# ఘనంగా కార్తీకమాస ఉత్సవాలు



16లో...

కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 4 డిసెంబర్ 2023 16 పేజీలు

# హోరా హోరి పోరులో కాంగ్రెస్ హవా

- ఉమ్మడి జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాలు
- 8 అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ గెలుపు
- 5 అసెంబ్లీ స్థానాలలో బిఆర్ఎస్ గెలుపు
- ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులు గెలుపు
- కోప్పుల ఈశ్వర్ ఓటమి
- బిజెపికి ఒక్క సీటు రాని వైనం










**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 అసెబ్లీ స్థానాలకు గాను 8 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా, 5 స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకోగా బిజెపి మాత్రం ఓక్క సీటు కూడ గెలుచుకోలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన నాటినుండి అయా పార్టీల అభ్యర్థులు టిక్కెట్లకై పోరాడి సాధించుకున్నారు. టిక్కెట్లు పొందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటినుండి ప్రచారాలు నిర్వహించారు. ఉదయం గ్రామాల బాట, సాయంత్రం పట్టణాలలో, రాత్రి వార్డులలో 10 గంటల వరకు హోరా హోరి ప్రచారాలు నిర్వహించి ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకున్నారు. గత నెల 30 పోలింగ్ నిర్వహించగా ఈ నెల 3న కౌంటింగ్ నిర్వహించినారు. కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 నుండి ప్రారంభం అయింది. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కించిన అనంతరం ఈవిఎం మిషన్‌లలో ఉన్న ఓట్లు లెక్కించడం ప్రారంభించారు.







2 లో..

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు

**కర్ణాటక పౌర సరఫరాల శాఖ మంత్రి కెహెచ్.మునియప్ప**

**మాజీ ఎమ్మెల్యే బిరుదు నివాసంలో తేనేటి విందు**



16లో...

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** కర్ణాకట పౌరసరఫరాల శాఖ మంత్రి కెహెచ్.మునియప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషం



2లో...

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.

- కాంగ్రెస్, రేవంత్ రెడ్డిలకు అభినందనలు
- ఓడినా, గెలిచినా బండి సంజయ్ ప్రజల్లోనే ఉంటా
- బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే నా లక్ష్యం
- కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ నా హ్యాట్సాఫ్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

# హోరా హోరి పోరులో కాంగ్రెస్ హవా

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జివన్ రెడ్డి మొదట 10 రౌడ్ల వరకు బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు మాకునూరి సంజయ్ కుమార్ పై అదిక్యంలో ఉన్నారు. 11 రౌండ్ నుండి వైద్యులు సంజయ్ కుమార్, తాటిపర్తి జీవన్ రెడ్డిపై అధిక్యంలోన ఉండి 15,822 ఓట్ల మెజారిటో గెలుపోందారు. అలాగే కరీంనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ నువ్వ నేనా అన్నట్లు ప్రతి రౌండులో పోటా పోటిగా ఓట్లు రాగా చివరికి గంగుల కమలాకర్ 3163 ఓట్ల మెజారిటితో బండి సంజయ్ పై విజయం సాందించారు. అలాగా సిరిసిల్లా నియోజవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కే తారకరామారావు కాంగ్రెసన అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిపై 29,687 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. అలాగే వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ చెల్మడ లక్ష్మినర్సింహా రావు పై 14,5,18 ఓట్ల మెజారితో గెలుపోందారు. అలాగే చక్పదండి నియోజకవర్గం కాగ్రెస్ అభ్యర్థి మెడిపల్లి సత్యం బిఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్‌పై 37,439 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. మానకోండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణ , బిఆర్ఎస్ అభ్యర్థి రసమాయి బాలకిషన్‌పై 32,365 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కోప్పుల ఈశ్వర్ పై 22, 039 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పోన్నం ప్రభాకర్, బిఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్ పై 19,344 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ చింతకుంట విజయ రామణావు, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పై 55,108 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ టాకుర్ మక్కన్ సింగ్, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ పై 56,739, ఓట్ల మెజారిటితో గెలుపోందారు. కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై 10,305 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. మంథని నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు పై 30,475 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. హుజురాబార్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, బిజెపి అభ్యర్థి ఈటల రాజెందుర్ పై 17 వేల ఓట్ల మెజారిటితో గెలుపోందారు.కాగ గెలుపోందిన అభ్యర్థులకు ఆర్ఓ లు గెలిచిన ధృవపత్రాలు అందజెశారు.కాగా ఉమ్మడి జిల్లాలో 2018 ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో 13 నియోజక వర్గాలలో 12 బిఆర్ఎస్ గెలుపోందగా మంథని కాంగ్రెస్ గెలుపోందినది. కాగా మద్యలో ఈ టెల రాజెందర్ బిజెపి లోకి రావడంతో బై ఎలక్షన్ లలో హుజురాబాద్ లో ఈ టెల రాజెందర్ బిజెపి తరుపున గెలుపోందిన విషయం తెలిసిందే. ఈ నెపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో సినియర్ నాయకులలో మంధని శ్రీధర్ బాబు మరోసారి గెలుపోందడంతో మంత్రి పదవి అతనికే వచ్చే అవకశాలు ఎక్కువగా ఉంటాయి, ఈ సెంబ్లీ ఎన్నికల పలితాలతో ఉమ్మడి జిల్లాలో కాగ్రెస్ కు ఎక్కువ సీట్లు రావడంతో పలువురు అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## కేసీఆర్ మూర్ఖత్వపు పాలన
# విరగడైనందుకు సంతోషం



మొదటి పేజి తురువాయి..

ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరాడితే, చివరకు కాంగ్రెస్ లాభపడిందన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కరీంనగర్ విషయానికొస్తే ప్రతిసారి తన ఓట్ల శాతం పెరుగుతుందన్నారు. తనను ఓడించాలనే లక్ష్యంతో ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లకు, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసినోళ్ల పక్షానే ముస్లింలు ఓటేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా హిందూ సమాజమంతా ఆలోచించుకోవాలని సూచించారు. ఆదివారం సాయంత్రం ఫలితాలు వెలువడిన అనంతరం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల గోస పడుతున్న ప్రజలను చైతన్యం చేసేందుకు పోరాడింది బీజేపీ, లాభపడింది కాంగ్రెస్ అని, ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడినం అని, నాతోపాటు ఎంతోమంది కార్యకర్తలపై కేసులు పెట్టారని, దాడులు చేశారని, జైలుకు పంపారని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, దురదృష్టవశాత్తు ప్రజలు మమ్ముల్ని ఆదరించలేదని, అయినప్పటికీ కేసీఆర్ మూర్ఖత్వపు పాలన పీడ విరగడైనందుకు మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేటీఆర్ అధికారంలో ఉన్నన్నాళ్లు మీడియాకు విలువ ఇవ్వలేదని, అహంకారంతో విర్రవీగిండని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి ఎక్కడ లేని గౌరవం ఇస్తుండని అన్నారు. కరీంనగర్ విషయానికొచ్చే సరికి 2014తో పోలిస్తే ప్రతిసారి నా మెజారిటీ పెరుగుతూ వస్తోందని తెలిపారు. వక్ఫ్ బోర్డు భూములను చెరబట్టినోళ్లను, ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లను గెలిపించారంటే ఆలోచించాలని అన్నారు. ఇదే సమయంలో హిందూ ధర్మం కోసం పోరాడిన బండి సంజయ్ విషయంలో ఒక వర్గం అంతా ఒక్కటైన తరువాత కూడా హిందూ సమాజం ఏమనుకుంటోంది? వాళ్లకే వదిలేస్తున్నానని అన్నారు. నేను ఫిర్యాదు చేసే వరకు 43,389 పోలింగ్ బూత్‌లలో ఓట్లు లెక్కించనేలేదని, అట్లాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఫస్ట్ అయినా చేయాలని, లేదా చివర్లో అయిన చెప్పాలని, కానీ విచిత్రంగా మధ్యలో ఎట్లా లెక్కిస్తారని ప్రశ్నించారు. బండి సంజయ్ గెలుపోటములు ఆధారంగా పనిచేయడని, గెలిచినా, ఓడినా పని చేస్తానని, నా లక్ష్యం బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, మెజారిటీ సీట్లు సాధించిన రేవంత్ రెడ్డికి నా అభినందనలు అని, కేసీఆర్‌కు నేను, రేవంత్ రెడ్డి మాత్రమే టార్గెట్ అని, మా ఇద్దరిని ఎట్లా ఇబ్బంది పెట్టారో తెలుసని, ఏదైమైనా విజయం సాధించిన కాంగ్రెస్‌కు నా శుభాకాంక్షలు అని తెలిపారు. నాకోసం, బీజేపీ కోసం నిద్రాహారాలు మాని రాత్రింబవళ్లు కష్టపడి పని చేసిన కార్యకర్తలందరికీ నా హాట్యాప్స్ అని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున డబ్బు ఆఫర్ చేసినా పార్టీని వీడలేదని, బీఆర్ఎస్ అభ్యర్థి రూ.200కోట్లు ఖర్చు చేసిండని, పైగా నేను డబ్బులు పంచుతున్నానని అభాండాలు వేశారని, డబ్బు, అధికారం, అంగబలంతో గెలిచారని, నేను ధర్మం కోసం పనిచేసే ధర్మ రక్షకుడిని అని, నన్ను ఓడగొట్టేదాకా వెంటబడ్డరు, ఓడగట్టారు, అయినా బండి సంజయ్‌కు పోయేదేముంది, గెలిచినా ఓడినా ప్రజల్లోనే ఉంటా, ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటా అని తెలియజేశారు. బీజేపీ గ్రాఫ్ తగ్గించేందుకు కేసీఆర్ పెద్ద ఎత్తున కుట్ర చేశారని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి లాభపడాలని చూశారని, కానీ చివరకు ఏమైంది, బీఆర్ఎస్ ఓడిందని అన్నారు.

# కోరుట్ల శాసన సభ్యులుగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్






**10,305 ఓట్లతో ఘన విజయం సాధించిన సంజయ్**
**సంబురాలు జరుపుకున్న నాయకులు, కార్యకర్తలు**

**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల శాసన సభ్యులుగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఘన విజయం సాధించారు. కోరుట్ల నియోజకవర్గంలో మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు గానూ 19రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రతి రౌండ్ నుండి సంజయ్‌కుమార్ తన ఆధిక్యాన్ని కొనసాగిస్తూ సమీప బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌పై 10,305ఓట్లతో ఘన విజయం సాధించారు. కోరుట్ల శాసన సభ్యులుగా కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌కు ఎన్నిక పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్నికల ప్రాంగణం నుండి కోరుట్లకు చేరుకోగా పట్టణ శివారులో సంజయ్‌కుమార్‌కు నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం తన వాహనంలో అక్కడి నుండి చేరుకొని స్థానిక అంబేడ్కర్, కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యేగా సంజయ్‌కుమార్ గెలుపొందడంతో పట్టణంలో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కోరుట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆయా వార్డులో పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. సంజయ్‌కుమార్‌కు 72,115 ఓట్లు ... ఈ ఎన్నికల్లో మొత్తం 2,40,855ఓట్లకు గానూ 1,82,140ఓట్లు పోలయ్యాయి, ఇందులో సంజయ్‌కుమార్‌కు 72,115ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు 61,810ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకు 39,647ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి నిషాంత్‌కుమార్ కార్తీకేయకు 2,466ఓట్లు వచ్చాయి.

# జగిత్యాలలో బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ గెలుపు

**- రెంవడ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి**
**- ప్రతి రౌండ్‌లో పోటి ఇచ్చిన బిజెపి అభ్యర్థి బోగ శ్రవణి**







**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్ కుమార్ 15,822 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, బిజెపి అభ్యర్థి అభ్యర్థి వైద్యురాలు బోగ శ్రావణి తీవ్ర పోటి ఇచ్చారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో ఓట్లు 2,31,468 ఉండగా పోలైని మగ 78,92, ఆడ 95,651, ఓట్లు పోలు కాగా మొత్తం 1,74,584 పోలైనవి ,19 రౌండ్ల లో ప్రతి రౌండులో కాంగ్రెస్ తో పాటు బిజెపి అభ్యర్థి బోగ శ్రావణి పోటి ఇచ్చింది. చివరి 19 వ రౌండ్‌లో కూడా వైద్యులు సంజయ్ కుమార్‌కు 70,243 ఓట్లు పోలు కాగా, జీవన్ రెడ్డికి 54,421, ఓట్లు , బోగ శ్రావణికి 42,138 ఓట్లు పోలైనాయి. కాగా రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలు మొదట లెక్కింపు కాగా జీవన్ రెడ్డి కి ఓట్లు అదిక్యం వచ్చాయి, రాయికల్ టౌన్‌లో బిజెపికి అదిక్యం వచ్చాయి. అనంతరం 11 రౌండ్ నుండి 16 రౌండ్ జగిత్యాల పట్టణంలో బిఆర్ఎస్‌కు లీడ్ రాగా 17 రౌండ్‌లో కాంగ్రెస్‌కు లీడ్ వచ్చింది. 18,19 వ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు అధిక్యం రాగా సంజయ్ కుమార్ 15822 ఓట్ల మెజారిటితో గెలుపోందారు.

# ఆరు గ్యారంటీలే పార్టీని అధికారంలోకి తెచ్చాయి

**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్, వంచ వెంకట్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వానికి సరిపడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలువడంపై మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలతో కేసీఆర్‌ను గద్దెదించారన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓటమి బాధాకరమని, డబ్బుసంచులతో పల్లా గెలిచాడని, కానీ నైతిక విజయం కొమ్మూరిదేనని అన్నారు. అనంతరం



పేద ప్రజల ప్రభుత్వం వచ్చిందని స్వీట్లు పంచిపెడుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నిడికొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, కోడూరి మహాత్మాచారి, మోహన్‌రెడ్డి, అఖిల్, ఎల్లయ్య, యూసుఫ్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ విజయం

**చిల్పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :** నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుసందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి పాదాభివందనం చేస్తున్నట్లు కడియం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఓట్లు వేసిన ప్రజలకు, తన గెలుపుకోసం అహర్నిశలు కృషిచేసిన పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక పవనాలు



వీస్తున్నా నాకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు మరోకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పార్టీ అధికారంలోకి రాలేదని ఎవరూ అధైర్య పడాల్సి న అవసరం లేదని, ఆరునెలల్లో కానీ, సంవత్స రంలోకానీ రెండు సంవత్స రాలలో కానీ మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ వస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు మార్పును కోరుకున్నారని, ప్రజా తీర్పును గౌరవిద్దాం.. తప్పకుండా పటిష్టమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులకు ఎక్కడా భంగం కలిగినా నియోజకవర్గ ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా కడియం శ్రీహరి గొంతు ముందుగా లేస్తుందన్నారు. కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నా శక్తి మేరకు నాకున్న వనరుల మేరకు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి



**పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతచారి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణలో బీసీలకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందనే ఆశాభావంతో ఆత్మాహుతి చేసుకున్న శ్రీకాంత్‌చారి ఆత్మ క్షోభిస్తుందని, విశ్వ బ్రాహ్మణుల కుటుంబాలకు ఎటువంటి లబ్ధి ఇంతవరకు ఈ ప్రభుత్వంలోజరగలేదని, ఇప్పుడు గెలిచిన ప్రభుత్వమైనా తమ కుటుంబాలను గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కోశాధికారి కాసోజు సమ్మయ్యాచారి, మండల సహాయ కార్యదర్శి కడార్ల భానుచందర్, పట్టణ అధ్యక్షుడు గాంధారి సంపత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కూనంనేని గెలుపుపట్ల సీపీఐ సంబురాలు

**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :** సాధారణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థి జలగం వెంకట్రావుపై సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనం నేని సాంబశివరవును ప్రజలు 23వేల మెజార్టీతో గెలిపించిన సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అండర్పాస్ వద్ద సీపీఐ మండలపార్టీ కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 30న జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికలు నిజమైన



ప్రజాస్వామ్యానికి సూచికగా నిలుస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా సాంబశివరావు గెలుపుపట్ల ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమం లో సీపీఐ పార్టీనాయకులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, పండుగ మల్లేశం, బాల్నె ఉదయ్, తోడి శ్రీనివాస్, తోడి రేణుబాబు, జనిగల అంజయ్య, పండుగ మల్లేశం, సురుగు రమేష్, బిర్రు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా పల్లా గెలుపు అభినందనీయం

**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :**



జనగామ ఎమ్మెల్యేగా పల్లారాజేశ్వర్‌రెడ్డి గెలుపు అభినందనీయమని నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని బీఆర్ఎస్‌నాయకులు వడ్డెపల్లి మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.షబ్బీర్, అజీమ్ ఆధ్వరయంలో మండలకేంద్రంలో పల్లా ఘనవిజయంపై బాణసంచా కాలుస్తూ ర్యాలీ, విజయోత్స వ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం పనిచేసే వారిని ఈ ప్రాంత ప్రజలు ఎన్నుకోవడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు రావడం, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మండలకేంద్రంలోని అండర్‌పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి డీజే చప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## పల్లా గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘనవిజయం సాధించినందుకు గాను తరిగొప్పుల మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ శ్రేణులు ఆదివారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ దామెర ప్రభుదాస్, చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం, సుంకరి రాజయ్య, వెంకటేష్,జైపాల్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తా

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు**

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**

శాసన సభ ఎన్నికల ఫలితాల్లో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరికి అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ పథకాలను కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరికి చేరే విధంగా సహకరిస్తానని తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని రాబోయే కాలంలో ప్రజల నిర్ణయాలతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు సేవా చేస్తానని ఈ ఓటమి మాలో పెద్ద బాధ్యతను ముందు ఉంచిందన్నారు. కాగా కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ ఎవరూ అధైర్య పడవద్దని సూచించారు.

# కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**




రామగుండం శాసన సభ్యునిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలిచిన నేపథ్యంలో పాలకుర్తికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు కాలుస్తూ ర్యాలీలు తీస్తూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. అలాగే బసంతనగర్ రాజీవ్ రహదారి ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు టపాసులు కాలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మక్కాన్‌సింగ్ గెలుపుతో రామగుండం నియోజక వర్గానికి మంచి రోజులు వచ్చాయని, నియోజక వర్గం ఆయన నాయకత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా ముక్కెర శ్రీను మాట్లాడుతూ మక్కాన్‌సింగ్ విజయంలో సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడ్డ కార్యకర్తలందరికీ ఆయన ధన్యవాదాలు వ్యక్తంచేశారు. మక్కాన్‌సింగ్ గెలుపు రామగుండం అభివృద్ధికి మలుపు అని అన్నారు. ఇదే సమావేశంలో మాట్లాడిన కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధర్ రమేష్, పర్శవేన శ్రీనివాస్ మక్కాన్‌సింగ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసి, అనేక సంక్షేమ పథకాలను అందరికీ అందేవిధంగా చూస్తామని, మక్కాన్‌సింగ్ గెలుపు ప్రజల, కార్యకర్తల విజయమని వారు అన్నారు. కార్యక్రమంలో కన్నం సంపత్, అంబేద్కర్ సంఘం నాయకులు, వార్డు సభ్యుడు కచ్చపాక రవిరాజు, పోతుల ప్రసాద్, కాసరల కిరణ్, బోదాసి శంకర్, తువ్వ సతీష్ యాదవ్, రావుల మధునయ్య, వాసుదేవరావు తదితరులున్నారు.

# నిరంతరం పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు

**- పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి నియోజక వర్గానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిర్విరామంగా పార్టీ కోసం పని చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించిన దాదాపు 60వేల మంది ఓటర్లు మహాశయులకు పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఒక సాధారణ కార్యకర్తగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన తనకు బిఆర్ఎస్ అవకాశం ఇవ్వగా, పెద్దపల్లి నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వడం ఈ జన్మలో మరిచి పోలేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ కార్యకర్తగా నాయ కుడిగా ఎమ్మె ల్యేగా తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. రెండు సార్లు తనకు ఎమ్మె ల్యేగా,



పార్టీకి అధికారం ఇచ్చిన పెద్దపల్లి నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకోలేనని అన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్గే తనకు నియోజక వర్గ అభివృద్ధి విష యంలో సహకరించిన ప్రతీ ఒక్క అధికారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఫలితాలు నిరాశపరి చినప్పటికీ ప్రజా తీర్పును తాను శిరస్సా వహిస్తున్నానని, ఎన్నికల్లో సహకరించిన ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా పేరుపేరుగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని 24వ వార్డులోని గోవిందగిరి కాలనీలో నీలి శ్రీనివాస్ స్వామి ఇంట్లో శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్‌శర్మ వైధిక నిర్వాహణలో వేద మంత్రోచ్ఛరణతో పంచామృతాభిషేకాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీఅయ్యప్పస్వామి ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, స్వాములు దుబాయ్ శ్రీను, గ ంఢ్ర రాజేందర్‌రావు, సాయిరాం గోపాల్, ఆడెపు శంకర్, వెంకటేశం, దగ్గుల నర్స య్య, గిన్నెల విద్యాసాగర్, గ్యాదె సాయిలతో పాటూ 150మంది స్వాములు, యూత్ నాయకులు బెజ్జారపు రాజు, గాజెంగి లక్ష్మీపతి, జాల వినోద్, పుప్పాల నాగరాజులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**మొగుళ్లపల్లి (భూపాలపల్లి), డిసెంబర్ 3, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పాటు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. వేడుకల్లో నాయకులు ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, ఏలేటి శివారెడ్డి, రఫీ, రాము, పోలంపెల్లి శంకర్, కాట్ల శ్రీనివాస్, మేరే జయపాల్, నిమ్మల తిరుపతి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో విజ్జన్న గెలుపుతో ఓదెలలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెలలో మండలంలో గత రెండు నెలలుగా కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసి నవంబర్ 30వ తారీకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయ రమణ రావు గెలవడంతో ఓదెల మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేర్చి సంబరాలు నిర్వహించుకున్నారు. అలాగే ఓదెల ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణ రావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో గ్రామాలలో బాణాసంచా కాల్చిసంబరాలు చేసి స్వీట్లు పంచి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.... నీతికి, అవినీతికి జరిగిన ఎన్నికల్లో చివరికి నీతి గెలిచిందని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్ని డబ్బులు పంచిపెట్టిన ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. అదే విధంగా ఓదెల మండలంలో విజ్జన్న గెలుపుకు నాయకులు, ప్రజలు అందరూ సహకరించి ఓదెల మండలంలో 10వేల 355 ఓట్ల మెజార్టీ సాధించి పెట్టిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, సహకరించిన మేధావులకు, మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పలు గ్రామాలలో సంబరాల్లో నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణ రెడ్డి, జైపాల్ రెడ్డి, సామా ఢీల్లీ శంకర్, బోడాకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, బోడకుంట చిన్నస్వామి, శంకర్, రాజన్న, గోపతి సదానందం, చింతం కుమారస్వామి, చీకట్ల మొండయ్య, బైరి రవి, తీర్థాల వీరయ్య, గడిగొప్పుల సంతోష్, గోర్ల శ్రీనివాస్, నాగపురి రవి, మినుగు సంతోష్, మార్కా సతీష్, అంబాల కొమురయ్య, అల్లా సుమన్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి, రజీనీకాంత్, చొప్పరి రాజయ్య, కొత్తరెడ్డి మహేందర్ రెడ్డి, పుప్పాల శంకర్, పడాల రాజు, కట్కూరి సమ్మిరెడ్డి, బొంగోని శ్రీనివాస్, అంకం రమేష్, తిప్పారపు సంపత్, క్యాతం వెంకన్న, కొంఢ్ర లక్ష్మణ్, రాకేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ విజయం

ధర్మపురి,ప్రభాతవార్త :



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం వెలుబడిన ఫలితాల్లో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన ప్రత్యర్థి బారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 22039 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించగా జగిత్యాలలోని విఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం ప్రారంభించారు. ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి పోలైన ఓట్లను 20 రౌండ్ల వారిగా లెక్కించారు. లక్ష్మణ్ కుమార్‌కు 91393 ఓట్లు లభించగా, కొప్పుల ఈశ్వర్‌కు 69354 ఓట్లు లభించాయి. అలాగే బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్‌కు 7345 ఓట్లు లభించాయి. లెక్కించిన 20 రౌండ్లలో ప్రతి రౌండ్‌లో లక్ష్మణ్‌కుమార్‌కు మెజార్టీ లభించింది. ఎమ్మెల్యేగా విజయం సాధించినట్లు ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారులు లక్ష్మణ్‌కుమార్‌కు అంద జేశారు. తమ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో స్థానికంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

# పెద్దపల్లిలో (విజన్న) 'విజయ' కేతనం

- 55,108 ఓట్ల ఆధిక్యంతో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు గెలుపు
- 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- అన్ని రౌండ్లలో ఆధిక్యతతో కాంగ్రెస్ అభ్యర్థి
- పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబురాలు
- మారుమ్రోగిన పెద్దపల్లి
- ఇది ప్రజల విజయం: కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలో విజన్న విజయకేతనం ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నియోజక వర్గాలకు జరిగిన ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు ఘన విజయాన్ని సాధించారు. ఆదివారం రామగిరి మండలంలోని జెఎన్‌టియు కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది. ఉదయం 8గంటలకు మొదలుకొని మధ్యాహ్నం 2గంటల వరకు ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. పెద్దపల్లి నియోజక వర్గానికి సంబంధించి 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. అయితే ప్రధానంగా ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి మధ్య పోటీ కొనసాగగా, మూడవ స్థానంలో బిఎస్‌పి దాసరి ఉష, నాల్గవ స్థానంలో బిజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ కుమార్ నిలిచారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5126 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2716 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 185 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 408 ఓట్లు, రెండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5234 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2922 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 279 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 540 ఓట్లు, మూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5455 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3154 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 378 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 490 ఓట్లు, నాల్గవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5126 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2716 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 185 ఓట్లు, బిఎస్‌పి 408 అభ్యర్థికి ఓట్లు, ఐదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6497 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3597 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 451 ఓట్లు, బిఎస్‌పి 450 అభ్యర్థికి ఓట్లు, ఆరవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5444 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2734 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 260 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 366 ఓట్లు, ఏడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5321 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2731 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 211 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 430 ఓట్లు, ఎనిమిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4964 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2628 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 220 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 422 ఓట్లు, తొమ్మిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5835 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2518 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 223 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 435 ఓట్లు, పదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5700 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3106 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 196 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 234 ఓట్లు, పదకొండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6350 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2897 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 234 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 712 ఓట్లు, పన్నెండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6113 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2442 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 252 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 430 ఓట్లు, పదమూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6729ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2979 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 196ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 341 ఓట్లు, పదునాల్గవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5849 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3763 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 338 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 594 ఓట్లు, పదిహేనవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6124 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3061 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 347 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 482 ఓట్లు, పదహారవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5442 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3313 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 300 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 371 ఓట్లు, పదిహేడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4749 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3189 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 194 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 665 ఓట్లు, పద్దెనిమిదవ రౌండ్ కాంగ్రెస్ అభ్యర్థికి 6151 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3247 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 301 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 794 ఓట్లు, పంతొమ్మిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5366 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2767 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 200 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 671 ఓట్లు, ఇరవైయవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5966 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 3639 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 551 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 663 ఓట్లు, ఇరవైయొక్కటవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 3870 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2068 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 291 ఓట్లు, బిఎస్‌పి అభ్యర్థికి 367 ఓట్లు సాధించారు.

మొత్తంలో నియోజక వర్గంలో 2,07,944 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో 1376 పోస్టల్ ద్వారా, 2,06,568 ఓట్లు ఇవిఎం ద్వారా పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు 1,18,888 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి అయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి మీద 55,108 ఓట్ల ఆధిక్యంతో విజయ బాహుట ఎగురవేశారు. కాగా బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి 63,780 ఓట్లతో రెండవ స్థానంలో, బిఎస్‌పి అభ్యర్థి దాసరి ఉష 10,315 ఓట్లతో మూడవ స్థానంలో, బిజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్‌కుమార్ 6312 నాల్గవ స్థానంలో నిలిచారు. అయితే 21 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరుగగా, ఒక్క రౌండ్‌లో కూడా ప్రత్యర్థి దాసరి మనోహర్ రెడ్డి ఆధిక్యం సాధించలేకపోయారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు గెలుపుతో పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబురాలు మిన్నంటాయి. రామగిరి జెఎన్‌టియు కాలేజీ నుంచి పెద్దపల్లి వరకు భారీ ఎత్తున ర్యాలీతో సంబురాలు నిర్వహించారు. దారి పొడువునా వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నీరజనాలు పలికారు. బాణ సంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ జరిగిన ఈ విజయోత్సవ సంబురాలతో పెద్దపల్లి పట్టణం మొత్తం మారుమోగింది. ఈ సందర్భంగా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట రమణా రావు మాట్లాడుతూ ఇది ప్రజల విజయమని, తెలంగాణ కెసిఆర్ కుటుంబ పాలనకు ప్రజలు చరమ గీతం పాడారని, ఇక తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని, ఈ అవకాశం ఇచ్చిన పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలకు రుణ పడి ఉంటానని అన్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో ఉత్తమ జిల్లాగా పేరు గడించేలా కృషి చేస్తానని అన్నారు.



## కాంగ్రెస్ విజయోత్సవాల ర్యాలీలో కొత్తపేట

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో జరిగిన ఎన్నికల సందర్భంగా కొత్తపేట గ్రామంలో అధ్యక్షుని ఆధ్వర్యంలో ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ అభ్యర్థిపై 21697 ఓట్ల మెజార్టీతో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలుపొందిన సందర్భంగా కొత్తపేటలో విజయోత్సవ ర్యాలీ గ్రామ అధ్యక్షుడు శ్రావణ్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు కోడి రాజు, బిసి సెల్ అధ్యక్షుడు ధర్మపురి నియోజకవర్గం పోలోజి శ్రీనివాస్ రామాలయం చైర్మన్ న్యాతరి మల్లేశం, మాజీ రామాలయం చైర్మన్, గూడ రాజు, సీనియర్ తిగుళ్ల హరీష్‌రెడ్డి, నాయకులు రావు సుగ్రీవరావు, దాసరి భూమయ్య, అరుణ్‌రెడ్డి, తాటికొండ కిషన్‌రావు, వేణురావు, గుర్రాల సతీష్‌రెడ్డి, నక్క యాదగిరి తిగుళ్ల అచ్చిత్ రెడ్డి, మహేంధర్‌రెడ్డి, తిరుమల రోడ్ దగడ్స్ యూత్ క్లబ్ చిరుతల రామాయణం కళాకారులు, భారీ ఎత్తున టపాకాయలు పేలుస్తూ సంతోషాలతో ఊరేగింపు జరుపుకున్నారు.

## భారీ మెజార్టీతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజయం

### రాఘువపట్నం మాజీ సర్పంచ్ అరవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో రాఘువపట్నం గ్రామంలో మాజీ సర్పంచ్ కాసరపు అరవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గం అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును పురస్కరించుకొని గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్‌గౌడ్ మాట్లాడుతూ రాఘువపట్నం గ్రామ ప్రజలు కాంగ్రెస్‌కు ఇచ్చిన మద్దతుకు ధన్యవాదాలు తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా, మీ మద్దతు పెరుగుతూనే ఉంది. ఈ సరళి రాబోయే కాలంలో కూడ కొనసాగుతుంది. మన రాఘువపట్నం కాంగ్రెస్ కుటుంబ సభ్యుల బంధం గ్రామ ప్రజలతో విడదీయరానిది. ప్రజల కోసం మేం పని చేస్తూనే ఉంటాం. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలు ప్రజలకు చేరేలాగా నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ద్వారా ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తామని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త చేసిన అపార కృషికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ ర్యాలీలో మాజీ సర్పంచ్ కాసరపు ప్రవీణ్‌గౌడ్, చిట్యాల శ్రీకాంత్, కొలగాని నరేష్, బోయపోతు రాజేశం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నర్సంపేట గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

-19వేల మెజార్టీతో గెలుపొందిన దొంతి

-సంబరాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు





నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

శాసన సభ ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోటీలో ఎట్టకేలకు కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి 19376 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచు కోటలా ఉన్న నర్సంపేటలో 1994 నుంచి బూర్జువ పార్టీలు పాగా వేసి అధికారాన్ని కైవసం చేసుకోవడం మొదలుపెట్టింది. 1972 నుంచి 1994 వరకు ఏకంగా ఐదు సార్లు కమ్యూనిస్టు యోదుడు ఓంకార్ గెలుపొందగా 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున రేవూరి ప్రకాష్‌రెడ్డి 99లో తిరిగి ఆయనే రెండోసారి గెలుపొందారు. 2004లో బిఆర్ఎస్ పార్టీ తరుపున కాంబంపాటి లక్ష్మారెడ్డి గెలుపొందారు. 2009లో మహ కూటమి తరుపున రేవూరి మూడోసారి 2014లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డి స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన దొంతి మాధవరెడ్డి గెలుపొందారు. ఆదివారం వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి మూడు రౌండ్లలలో బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధిక్యాన్ని కనబర్చగా అక్కడి నుండి ఏకంగా 21 రౌండ్ల వరకు దొంతి మాధవరెడ్డి ప్రతి రౌండ్‌కు మెజార్టీని సాధించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా మార్పు కోరుకున్నట్లే ఇక్కడ కూడా మార్పును కోరుకొని దొంతికి పట్టం కట్టారు. ఓటింగ్ సరళిని రౌండ్ల వారిగా పరిశీలిస్తే ఇవిధంగా ఉన్నాయి. మొదటి రౌండ్ కాంగ్రెస్ 4233 ఓట్లు బిఆర్ఎస్ 4573 ఓట్లు, రెండో రౌండ్ కాంగ్రెస్ 8692 ఓట్లు బిఆర్ఎస్ 9085 ఓట్లు, మూడో రౌండ్ కాంగ్రెస్ 13197, బిఆర్ఎస్ 13336, నాల్గో రౌండ్ కాంగ్రెస్ 17529 ఓట్లు బిఆర్ఎస్ 17366, ఐదో రౌండ్ కాంగ్రెస్ 22141 ఓట్లు బిఆర్ఎస్ 22115 ఓట్లు, ఆరవ రౌండ్ కాంగ్రెస్ 26557 ఓట్లు బిఆర్ఎస్ 26570 ఓట్లు, 7వ రౌండ్ కాంగ్రెస్ 32533 ఓట్లు బిఆర్ఎస్ 31273 ఓట్లు, 8వ రౌండ్ కాంగ్రెస్ 38035 ఓట్లు బిఆర్ఎస్ 35727 ఓట్లు, 9వ రౌండ్ కాంగ్రెస్ 43484 ఓట్లు బిఆర్ఎస్ 40388, పదవ రౌండ్ కాంగ్రెస్ 48500 ఓట్లు బిఆర్ఎస్ 44260 ఓట్లు, 11వ రౌండ్ కాంగ్రెస్ 53435ఓట్లు బిఆర్ఎస్ 47909 ఓట్లు, 12వ రౌండ్ కాంగ్రెస్ 59613 ఓట్లు బిఆర్ఎస్ 51745 ఓట్లు, 13వ రౌండ్ కాంగ్రెస్ 65746 ఓట్లు, బిఆర్ఎస్ 55720 ఓట్లు, 14వ రౌండ్ కాంగ్రెస్ 70620 ఓట్లు బిఆర్ఎస్ 59171 ఓట్లు, 15వ రౌండ్ కాంగ్రెస్ 77055 బిఆర్ఎస్ 62786, 16వ రౌండ్ కాంగ్రెస్ 82301, బిఆర్ఎస్ 66948 ఓట్లు, 17వ రౌండ్ కాంగ్రెస్ 87061 బిఆర్ఎస్ 71153, 18వ రౌండ్ కాంగ్రెస్ 92017 బిఆర్ఎస్ 75422, 19వ రౌండ్ 97125, బిఆర్ఎస్ 79625, 20వ రౌండ్ కాంగ్రెస్ 101871 బిఆర్ఎస్ 83912, 21వ రౌండ్ 103181, బిఆర్ఎస్ 85001 ఓట్లు సాధించారు. దొంతి మాధవరెడ్డి పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకొని 19376 ఓట్లతో గెలుపొందారు. దీంతో నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించు కున్నారు.

**నల్లబెల్లిలో..**

నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎన్నికల ఫలితాల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలతో పాటు బాణాసంచాలు పేల్చి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందడంతో మండలంలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి స్వగ్రామం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేట, అక్కల్‌చెడతో పాటు వివిధ గ్రామాల్లో బాణాసంచాపేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్‌ల ఆధ్వర్యంలో హర్షాతిరేకం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన వ్యక్తి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యమే బీఆర్ఎస్‌కు పట్టిన గతి



నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారులను పట్టించుకోక పోవడం వల్లే బిఆర్ఎస్ ప్రభుత్వానికి నేడు రాష్ట్రంలో ఈ గతి పట్టిందని తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో పార్టీతకతీతంగా జేఏసీగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలందరు వ్యాపారవేత్తలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు లాయర్లు, డాక్టర్లు ఇంజనీర్లు, విద్యార్థులు అందరు ఏకమై కోదండరాం సార్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని దుర దృష్టకరం దాదాపు 1200 పై చిలుకు విద్యా ర్థులు వారి ప్రాణాలు త్యాగం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం అదే అదునుగా టిఆర్ఎస్ ఉద్యమాన్ని హైజాక్ చేసి రెండు సార్లు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. కాని తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారు లను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరుద్యోగులను విస్మరించి వారి ప్రాణాలతో చలగాటమాడింద న్నారు. అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుగా ఓడించారని ఆయన అన్నారు.

# 56ఏండ్ల తర్వాత నర్సంపేటలో గెలిచిన హస్తం



నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి అనూహ్యమైన విజయం సాధించడంతో నర్సంపేట నియోజకవర్గంలో 56 ఏండ్ల తర్వాత హస్తం గుర్తుతో గెలుపొందిన సంఘటన చోటుచేసుకుంది. 1967లో కాంగ్రెస్ పార్టీ తరుపున కేవస్.రెడ్డి గెలుపొందినప్పటికి ఆయనకు చేతి గుర్తు కాకుండా వేరే గుర్తుపై గెలుపొందారు. తర్వాత 1972 నుంచి 94 వరకు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతూనే ఉంది. 2014లో దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ ఆశించినప్పటికి అదిష్టానం ఇవ్వకపోవడంతో కత్తివెంకటస్వామికి కేటాయించగా చేయి గుర్తు మరోసారి ఓడిపోయింది. దొంతి మాధవరెడ్డి ఆటో గుర్తుతో గెలుపొందినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ తెచ్చుకున్న మాధవరెడ్డికి చేయి గుర్తు వచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడి చేయి గుర్తుపై అనూహ్యమైన విజయం సాధించడంతో సుదీర్ఘకాలం అనంతరం నర్సంపేటలో చేయి గుర్తు ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు.. ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు

నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నిండబోతుందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కాలంలో కేసిఆర్ ఒక్క రూపాయి జీతం పెంచకుండా ఆర్టీసి ఉద్యోగుల ఆకలి చావులకు కారణమయ్యాడని ఆయన దుయ్యబట్టారు. 2019లో 55 రోజుల సమ్మెలో కేసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా 40మంది ఆర్టీసి ఉద్యోగులకు కారణమయ్యాడని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆర్టీసి ఉద్యోగులకు రావలసిన రెండు ప్రధానమైన పెండింగ్ పీఆర్సీలను బకాయిలను అమలు చేయకుండా కేసిఆర్ ఆర్టీసి ఉద్యోగులను నట్టేట ముంచాడన్నారు. ఇక ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఆర్టీసి కార్మికుల కష్టాలు, సమస్యలు తీరే మంచి రోజులొచ్చాయని వేణు సంతోషం వ్యక్తం చేశారు.

## అవినీతి పాలన పోవాలని కాంగ్రెస్‌కు పట్టం కట్టారు: దొంతి

నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించాలనే లక్ష్యంతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం విజయం గెలుపొందిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తన గెలుపుకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వ సహకారంతో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నిత్యం ప్రజాసమస్యలపై స్పందిస్తానని అన్నారు.

## కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు



## చేసుకుంటున్న కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలోనూతన ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విజయం సాధించినందుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్, జరుపుల చందులాల్, డాక్టర్ నాగయ్య, చంద్రశేఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈటల కోటలో.. కౌశిక్ రెడ్డి పాగ..

**- చిరకాల కోరిక నెరవేరిన వేళ..**

**- బిజెపి అభ్యర్థి ఈటలపై కౌశిక్‌రెడ్డి 17,488 ఓట్ల మెజార్టీతో గెలుపు.. సర్వత్ర సంబరాలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లాలో ఉద్యమాల పురటిగడ్డగా పేరుగాంచిన హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాజీ శాసనసభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై ఆదివారం లెక్కించిన ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీనితో 20సంవత్సరాల ఈటల కోటలో.. పాడి కౌశిక్‌రెడ్డి పాగ వేసారు. 15సంవత్సరాలుగా శాసనసభ్యునిగా ఒక్కసారి గెలువాలన్న పాడి కౌశిక్‌రెడ్డి చిరకాల కోరిక ఆదివారం నెరవేరింది. 2018లో పాడి కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరాజయం పొందారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివరి 22వరకు కౌశిక్‌రెడ్డి అంచలంచెలుగా లెక్కింపులో స్వల్ప అధిక్యత చాటుతూ వచ్చాడు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నాలుగు రౌండ్లలో స్వల్ప మెజార్టీ లెక్కింపులో కనిపించినప్పటికి వెనుకబడిపోయాడు. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ ఒడితల ప్రణవ్‌బాబు మూడోవస్థానం నుండి రెండోవ స్థానంకు చేరుకున్నాడు. కౌశిక్‌రెడ్డి ఓట్ల లెక్కింపు వద్ద తన అనుమాయులతో ఉదయం 7గంటల నుండి కరీంనగర్‌లోనే ఉండిపోయాడు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా విజయం సాధిస్తాడని, బిజెపి పార్టీ వర్గాలతో పాటు పలు సర్వే సంస్థలు హుజురాబాద్ స్థానం బిజెపి గెలుచుకుంటుందని, గంటపదంగా చెప్పారు. ఈ విషయాన్ని కౌశిక్‌రెడ్డి గురువారం నుండి ఆదివారం ఉదయం వరకు ఎట్టి పరిస్థితులో బిజెపి వచ్చే పరిస్థితిలేదని, ఈ సారి ఒక్క సారి ప్రజలు నన్ను ఆశీర్వ దిస్తారని, 15వేల పై చిలుకు ఓట్లతో గెలుపొం దుతానని చెబుతూ వచ్చారు. 5మండలాల పరిధిలోని 109 గ్రామాలలో పోలింగ్ అయిన ఓట్ల సరళిని స్వయంగా లెక్కలేసుకున్నాడు. మొత ంగా దళితబంధు లబ్దిదారులు, ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న వారు కారు గుర్తుకే ఓటు వేస్తారన్న విషయం కౌశిక్‌రెడ్డిని కడదాక తీసుకువచ్చింది. 22రౌండ్లలలో ఓట్ల లెక్కింపు బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఎప్పుడు మొదటి స్థానంలో స్వల్ప మెజార్టీతో కొనసాగుతూ వచ్చింది. రెండోవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు కొనసాగుతూ రాగ, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పలు రౌండ్లు ముగిసేప్పటికి మూడోస్థానంలో ఉండిపోయారు. ఇల్ల ందకుంట, కమలాపూర్ మండలాల లెక్కింపు సమయంలో మూడోస్థానంలో ఉన్న ఈటల రెండోవ స్థానంలోకి వచ్చాడు. అయినప్పటికి బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తును దాటి ఈటల ఇక ఆధిక్యత సంపాదించలేకపోయారు. 22వ రౌండ్ ముగిసిన సమయంలో ఈటల రెండోవ స్థానంలో ఉండిపోయారు. మూడోవస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు ఉండిపోయారు. మొత్తం ఓట్లలో బిఆర్ఎస్ అభ్యర్థికి కౌశిక్‌రెడ్డికి 80వేల 3 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 330వచ్చాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మొత్తం ఓట్లు 62వేల 845 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 615 వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబుకు మొత్తం ఓట్లు 52వేల 461 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 703 వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల మెజార్టీతో గెలిపొందినట్లు ఎన్నికల అధి కా రులు ఫలి తాలు ప్రకటించి, అనం తరం గెలు పొందిన ధృవీకరణ పత్రా లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు కౌశిక రెడ్డికి అందజేసారు.

### నియోజకవర్గంలో సంబరాలు..

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కారు గుర్తుపై 17,488 ఓట్లతో విజయం సాదించారన్న వార్తలు మీడియాలలో వెలువడడంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి మిఠాయి తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

## విజయ రమణారావు గెలుపుపై సంబరాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి శాసనసభ్యుడిగా చింతకుంట విజయరమణారావు భారీ మెజార్టీతో గెలవడంపై ఎలిగేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంబరాలు చేసుకొని పంపిణీ చేశారు. పదిసంవత్సరాలుగా విజయ రమణారావు గెలుపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గెలుపు పై ఆనందం వ్యక్తిం చేస్తూ పెద్ద ఎత్తున టపాకల్ పీల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,సర్పంచులు సింధుజ,గొల్లె కావేరి,ఎల్లవ్వ అర్చనపెల్లి వెంకటేశ్వరరావు,శ్వేత,సంతోష్‌రావు,ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు,నాయకులు సత్యం,వెంకటేష్,అమ్ముల శ్రీనివాస్,అమ్ముల రమేష్,మామిడాల రమేష్, సత్యనారాయణ, పర్శారాములుగౌడ్ పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో చింతకుంట విజయరమణారావు గెలుపు సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీలో చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో ఎన్నికైన సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి,అనంతరం స్వీట్లు పంపిణీ చేసిన ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా,అమరగాని సాయి గౌడ్,కళ్లెం నరసింహారెడ్డి,వడ్లూరి చంద్రమౌళి,నెరువట్ల రాజు,బెజ్జంకి రవి,నెరువట్ల దుర్గ స్వామి,ఎలకపల్లి మహేష్,నెరువట్ల మనోజ్,న్యాతరి ఆశిష్,మానుమండ్ల నరసయ్య,నెరువట్ల శంకరయ్య,మానుమండ్ల మల్లేశం,నేరువట్ల రాజయ్య, మొదుంపల్లి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

### గంభీరావుపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఫలితాలలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అస్తగతం చేసుకోవడాన్ని హర్షిస్తు ఆదివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దారిపోడువున ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, పాపగారి రాజు, నాయకులు నుసురత్, ఖలీం, జుబేరు, యెల్లే బాలకృష్ణ, అక్భరోద్దిన్, గుడికాడి బాలయ్యలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జి

మల్లాపూర్ – ప్రభాతవార్త :

విడుదలైన శాసన సభ ఎనికల ఫలితాల్లో తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గెలవడం శుభ సూచికమని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిడిపిలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డితో మంచి సంబంధాలున్నాయన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని రేవంత్‌రెడ్డినే సిఎంగా ప్రకటించాలని రాత్రింబవళ్ళు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడ్డారాని కాంగ్రెస్ లెజెండ్స్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలకు టెలిగ్రామ్ ద్వారా మెమోరండం పంపించినట్లు తెలిపారు.

### రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై సంబురాలు

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

శాసన సభ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ రాష్టంలో అత్యధికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ రాష్టం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సంపాదించి ప్రభుత్వంను ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేత దిశగా కృషి చేసి అభ్యర్థుల విజయానికి మూలం కారణమైన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డినే ముఖ్యమంత్రి చేయాలని రాష్ట ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వార్త

సోమవారం 4 డిసెంబర్ 2023 9













# సిరిసిల్లలో కేటిఆర్ ఘన విజయం

**- కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై 29 వేల పైచిలుకు ఓట్లతో గెలుపు**
**- ఎన్నికల్లో ప్రభావం చూపని స్వతంత్ర అభ్యర్థులు**
**- ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కేటిఆర్**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 03, ప్రభాతవార్త:** సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారకరామరావు ఘన విజయం సాదించారు. ఆదివారం తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అసెంబ్లీ ఓట్ల లెక్కింపు చేపట్టారు. సిరిసిల్ల నియోజకవర్గంలో తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై 29,687 ఓట్లతో కెటిఆర్ విజయం సాదించారు. నియోజకవర్గంలో మొత్తం 21 రౌండ్లలో ఓట్లను లెక్కించగా రౌండ్ రౌండ్‌లో కెటిఆర్ ఆదిక్యం కనబర్చారు. గతంలో 2018లో కెటిఆర్ 89 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందగా ఈ సారి ఎన్నికల్లో సగం కంటే తక్కువగా మెజారిటీ వచ్చింది. ఓటింగ్ సరళిని చూసి ఈ సారి కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మద్య గట్టీ పోటీ ఉంటుందని ప్రచారం జరగడంతో పలితాలపై ఉత్కంఠ నెలకొంది. మొదటి రౌండ్ నుంచి మొదలుకొని చివరి రౌండ్ వరకు మెజారిటీ కనబర్చడంతో కెటిఆర్ 29 వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకుని బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్‌కు 89,244, కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డికి 59,557, బిజెపి అభ్యర్థి రాణి రుద్రమకు 18,328, బిఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్‌కు 7,585 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు ఎలాంటి ప్రబావం చూపించలేకపోయారు. సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ పెద్ద ఎత్తున ఓట్లు చీల్చుకుంటాడని బావించినా ఆయనకు కేవలం 2536 ఓట్లు మాత్రమే వచ్చాయి. మరో స్వతంత్ర అభ్యర్థి పత్తిపాక సురేష్ 1161 ఓట్లు మాత్రమే వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో కెకె మహేందర్ రెడ్డికి అధిక ఓట్లు వచ్చాయి. మహేందర్ రెడ్డికి 641 ఓట్లు, కల్వకుంట్ల తారకరామరావుకు 483, రాణి రుద్రమకు 144, పిట్టల భూమేష్‌కు 62 ఓట్లు వచ్చాయి. ఈ సారి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొంత మంది నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి ఉండడం కూడ కెటిఆర్ మెజారిటీ తగ్గడానికి కారణంగా బావిస్తున్నారు. కెటిఆర్‌పై అభిమానం ఉన్నప్పటికి స్థానిక నేతల తీరుతో పాటు ప్రజలు కలిసే అవకాశం లేకపోవడంతో కెటిఆర్‌కు గణనీయంగా ఓట్లు తగ్గిపోయాయని పలువురు పెర్కోంటున్నారు. కెటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలుపొందగా 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాదించారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో, 2018 సంవత్సరంలో విజయం సాదించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుండగా సిరిసిల్లలో మాత్రం బిఆర్ఎస్ గెలవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నిరాశ అలుముకుంది. మహేందర్ రెడ్డి గెలుస్తాడనే నమ్మకంతో పార్టీ శ్రేణులు బావించాయి. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ పోలీసులు, అదికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కాగా సిరిసిల్ల నియోజకవర్గం నుంచి కెటిఆర్ గెలుపొందిన దృవీకరణ పత్రాన్ని బిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, జిందం చక్రపాణిలు అందుకున్నారు.

# నా విజయం ప్రజలకు అంకితం

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:** నా విజయం ప్రజలకు అంకితం అని వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపులో ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అధికారం చేపట్టగానే అమలుచేస్తామని తెలిపారు. 2014 కంటే ముందు తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉండగా, కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అప్పుల రాష్ట్రంగా మారిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలన్నింటిని నెరవేర్చేందుకు తమవంతు కృషి చేస్తానని అన్నారు. వేములవాడ అభివృద్ధి చేసే బాధ్యత ఇచ్చిన నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలను తీర్చేందుకు ముందుంటానని మాట్లాడారు. తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల వెన్నంటి ఉండి కష్ట సుఖాలను పాల్పంచుకొని నియోజక వర్గం అభివృద్ధి చేసేందుకు కంకణబద్ధుడిగా ఉంటానని తెలిపారు. ఈ విజయం ప్రజా విజయమని, అది ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు.



# వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం

**- బిఆర్ఎస్ అభ్యర్థిపై 14,581 ఓట్ల మెజారిటీతో గెలుపు**


**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపొందారు. నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నిలకు ఆదివారం లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావుపై 14,581 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మధ్యాహ్నాం రెండు గంటల వరకు కొనసాగింది. మొత్తం 19 రౌండ్లు ఉండగా, పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన మొదటి రౌండ్ నుంచి రెండు, మూడు రౌండ్లలో తప్ప అన్ని రౌండ్లలో ఆధిక్యంలో ఉన్నారు. 2009 సంవత్సరంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన టిఆర్ఎస్ అభ్యర్థి చెన్నమనేని రమేష్‌పై ఓటమి చెందగా, మళ్లీ ఉప ఎన్నికల్లో అదే రమేష్‌బాబుపై ఓటమి చెందారు. 2014, 2019 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. వరుసగా నాలుగు సార్లు ఓటమిపాలైన ఆది శ్రీనివాస్ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థిపై 14వేల ఓట్ల పైచిలుకుతో గెలిచారు. నాలుగు సార్లు ఓడిపోవడంతో ఐదోవసారి సెంటిమెంట్ బాగా కలిసి వచ్చిన ఆయనకు నియోజక వర్గంలో ఏ మండలానికి, గ్రామానికి వెళ్లిన జనం నీరాజనం పలికారు. అదే ఉత్సాహంతో ప్రజలతో మమేకమై ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదే గెలుపుతో వేములవాడ నియోజక వర్గంలో సంబురాలు అంబరాన్ని అంటాయి. వేములవాడ బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు ర్యాలీగా వెళ్లిన ఆయనకు అడుగడుగునా ప్రజలు ఆయనకు జేజేలు పలికారు. నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.


**దొరల కంచుకోటను బద్దలు కొట్టిన బిసి బిడ్డ ఆది..** సిరిసిల్ల నియోజక వర్గం మొదలుకొని వేములవాడ నియోజక వర్గంగా ఏర్పాటు అయ్యే వరకు గత కొద్ది సంవత్సరాలుగా వెలమలే నియోజక వర్గంలో గెలుపొందుతూ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిసి నాయకునిగా ఆది శ్రీనివాస్ వరుసగా నాలుగు సార్లు ఓటమి పాలైనా పట్టు విడవకుండా అగ్ర కుల నాయకులతో రాజకీయంగా పోటీ పడుతూ వచ్చారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 14వేల ఓట్లతో బిఆర్ఎస్ అభ్యర్థిపై గెలుపొందారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ ప్రతి రౌండ్లో ఆధిక్యం కొనసాగిస్తూ విజేతగా నిలిచారు. ఆది గెలుపు పట్ల నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంబురాలు జరుపుకున్నారు.

# కారు మాయం... కాంగ్రెస్ హయాం

**- పెద్దపల్లి జిల్లాలో హస్తందే హవా - మూడు నియోజక వర్గాలను చేజిక్కించుకున్న కాంగ్రెస్**







**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో భాగంగా ఆదివారం వెల్లడయిన ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ఉన్న మొత్తం మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో హస్తందే హవా కొనసాగింది. ఇప్పటి వరకు రెండు నియోజక వర్గాలు పెద్దపల్లి, రామగుండంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండగా, ఒక నియోజక వర్గం మంథనిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో పూర్తిగా కారు మాయం అయి... కాంగ్రెస్ హయాం వచ్చింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని మూడు నియోజక వర్గాలను ఈసారి కాంగ్రెస్ చేజిక్కించుకోవడం విశేషం. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు, రామగుండంలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మంథనిలో మరోసారి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈసారి ఘన విజయం సాధించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు 1,18,888 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిపై 55,108 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అదేవిధంగా రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ 92,227 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌పై 56,794 ఓట్ల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకున్నారు. మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 1,03,822 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌పై 31,380 ఓట్ల ఆధిక్యంతో విజయం పొందారు. అయితే రాష్ట్రంలోనే అత్యధిక ఆధిక్యాన్ని సాధించిన అభ్యర్థులు కూడా పెద్దపల్లి జిల్లాకు చెందిన రెండు స్థానాల నుంచే ఉండటం విశేషం. రామగుండం, పెద్దపల్లిలో అత్యధికంగా 50వేల ఓట్ల ఆధిక్యాన్ని కాంగ్రెస్ అభ్యర్థులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, చింతకుంట విజయ రమణా రావు సాధించారు. అంతేగాకుండా ఈ మూడు నియోజక వర్గాలో పెద్దపల్లిలో 21, రామగుండంలో 19, మంథనిలో



21 రౌండ్లలో జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో కనీసం ఒక్కటంటే ఒక్క రౌండ్‌లో కూడా ప్రత్యర్థులు అయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఆధిక్యం సాధించలేకపోవడం మరో విశేషం. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం పెరిగింది. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల సంబురాలతో పెద్దపలి జిల్లా మొత్తం మారుమ్రోగింది. బాణ సంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ, భారీ ఊరేగింపుతో గెలిచిన అభ్యర్థులు ఆయా నియోజక వర్గాల్లోని పట్టణాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభివాదాలు చేస్తూ సంబురాలను కొనసాగించారు.

**నోటాకు త్రిబుల్, ఫోర్ డిజిట్లలో ఓట్లు...** ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో మూడో నియోజక వర్గాల్లో మరో విశేషం కనిపించింది. ఈసారి నోటాకు త్రిబుల్, ఫోర్ డిజిట్లలో ఓట్లు పోలయ్యాయి. రామగుండంలో ప్రధాన రాజకీయ పార్టీలు, ఒక స్వతంత్ర అభ్యర్థి మినహా మిగత రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థుల కంటే అధికంగా ఏకంగా 1572 ఓట్లు నోటాకు పోలయ్యాయి. అంతేగాకుండా పెద్దపల్లిలో 865, మంథనిలో 776 ఓట్లు నోటాకు పోలవడం కనిపించింది.

# విజయకేతనం చూపుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**ఈటల కోటలో.. కౌశిక్‌రెడ్డి పాగ.. చిరకాల కోరిక నెరవేరిన వేళ**
**బిజెపి అభ్యర్థి ఈటలపై కౌశిక్‌రెడ్డి 17,488 ఓట్ల మెజార్టీతో గెలుపు.. సర్వత్ర సంబరాలు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఉద్యమాల పురటిగడ్డగా పేరుగాంచిన హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాజీ శాసనసభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై ఆదివారం లెక్కించిన ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీనితో 20సంవత్సరాల ఈటల కోటలో.. పాడి కౌశిక్‌రెడ్డి పాగ వేసారు. 15సంవత్సరాలుగా శాసనసభ్యునిగా ఒక్కసారి గెలువాలన్న పాడి కౌశిక్‌రెడ్డి చిరకాల కోరిక ఆదివారం నెరవేరింది. 2018లో పాడి కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరాజయం పొందారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివరి 22వరకు కౌశిక్‌రెడ్డి అంచలంచెలుగా లెక్కింపులో స్వల్ప అధిక్యత చాటుతూ వచ్చాడు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నాలుగు రౌండ్లలో స్వల్ప మెజార్టీ లెక్కింపులో కనిపించినప్పటికి వెనుకబడిపోయాడు. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ ఒడితల ప్రణవ్‌బాబు మూడోవస్థానం నుండి రెండోవ స్థానంకు చేరుకున్నాడు. కౌశిక్‌రెడ్డి ఓట్ల లెక్కింపు వద్ద తన అనుమాయులతో ఉదయం 7గంటల నుండి కరీంనగర్‌లోనే ఉండిపోయాడు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా విజయం సాధిస్తాడని, బిజెపి పార్టీ వర్గాలతో పాటు పలు సర్వే సంస్థలు హుజురాబాద్ స్థానం బిజెపి గెలుచుకుంటుందని, గంటపదంగా చెప్పారు. ఈ విషయాన్ని కౌశిక్‌రెడ్డి గురువారం నుండి ఆదివారం ఉదయం వరకు ఎట్టి పరిస్థితులో బిజెపి వచ్చే పరిస్థితిలేదని, ఈసారి ఒక్కసారి ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారని, 15వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందుతానని చెబుతూ వచ్చారు. 5మండలాల పరిధిలోని 109 గ్రామాలలో పోలింగ్ అయిన ఓట్ల సరళిని స్వయంగా లెక్కలేసుకున్నాడు. మొత ంగా దళితబంధు లబ్ధిదారులు, ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న వారు కారు గుర్తుకే ఓటు వేస్తారన్న విషయం కౌశిక్‌రెడ్డిని కడదాక తీసుకువచ్చింది. 22రౌండ్లలలో ఓట్ల లెక్కింపు బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఎప్పుడు మొదటి స్థానంలో స్వల్ప మెజార్టీతో కొనసాగుతూ వచ్చింది. రెండోవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు కొనసాగుతూ రాగ, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పలు రౌండ్లు ముగిసేప్పటికి మూడోస్థానంలో ఉండిపోయారు. ఇల్ల ందకుంట, కమలాపూర్ మండలాల లెక్కింపు సమయంలో మూడోస్థానంలో ఉన్న ఈటల రెండోవ స్థానంలోకి వచ్చాడు. అయినప్పటికి బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తును దాటి ఈటల ఇక ఆధిక్యత సంపాదించలేకపోయారు. 22వ రౌండ్ ముగిసిన సమయంలో ఈటల రెండోవ స్థానంలో ఉండిపోయారు. మూడోవస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు ఉండిపోయారు. మొత్తం ఓట్లలో బిఆర్ఎస్ అభ్యర్థికి కౌశిక్‌రెడ్డికి 80వేల 3 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 330వచ్చాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మొత్తం ఓట్లు 62వేల 845 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 615 వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబుకు మొత్తం ఓట్లు 52వేల 461 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 703 వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల మెజార్టీతో గెలిపొందినట్లు ఎన్నికల అధికారులు ఫలితాలు ప్రకటించి, అనంతరం గెలుపొందిన దృవీకరణ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్



రాజు కౌశిక్‌రెడ్డికి అందజేసారు. నియోజకవర్గంలో సంబరాలు.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కారు గుర్తుపై 17,488 ఓట్లతో విజయం సాదించారన్న వార్తలు మీడియాలలో వెలువడడంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి మిఠాయి తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

## ఎన్నికల ఫలితాలు విడుదల....

# బిఆర్ఎస్‌ను వరించిన విజయం

**- 10305 ఓట్ల మెజార్టీతో గెలిచిన డా.కల్వకుంట్ల సంజయ్**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికలు గత నెల 30న జరగగా ఎన్నికల ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఎంతో ఉత్కంఠ రేపిన ఎన్నికలు ఫలితాల్లో కోరుట్ల నియోజకవర్గంలో విజయం మళ్ళీ బిఆర్ఎస్‌ను వరించింది. కోరుట్ల నియోజకవర్గంలో పోటీ ప్రధానంగా మూడు పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగింది. కాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్‌లు ఎన్నికల పోటీలో నిలవగా 10,305 ఓట్ల భారీ మెజార్టీతో కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. డా.కల్వకుంట్ల సంజయ్ తన సమీప బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌పై 10,305ఓట్ల మెజార్టీతో గెలిచాడు. పోలైన ఓట్ల వివరాళ్ళోకి వెళితే బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు 72,115 ఓట్లు పోలవ్వగా, బిజెపి అభ్యర్థి అర్వింద్‌కు 61,810 ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు 39,647 ఓట్లు పోలయ్యాయి.

# కవ్వంపల్లి గెలుపుతో సంబరాలు

**తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:** మానకొండూర్ ఎమ్మెల్యేగా తన తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ పై 32,365 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణా సంచా కాల్చి ,స్వీట్లు పంచి ,బ్యాండ్ చప్పుల్లతో నృత్యాలు చేస్తు సంబరాలు చేసుకున్నారు.మొగిలిపాలెంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో సంబరాలు బారీగా జరిగాయి, తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు రమేష్ఆద్వర్యంలో, అలుగూనూర్‌లో కాల్వ మల్లేశం, రామకృష్ణ కాలనీలో పోలు మల్లేశ్,మాచర్ల అంజయ్య ఆధ్వర్యంలో జరిపారు.

# ఆరు హామీల కాంగ్రెస్‌కే పట్టం కట్టిన నియోజకవర్గ ప్రజలు

**- 19344 ఓట్ల మెజారిటీతో ఒడితెలపై పొన్నం ప్రభాకర్ విజయం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఆదివారం ప్రకటించిన హుస్నాబాద్ నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్‌పై 19,344 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఓటర్లు తమ అభిమానాన్ని చూపించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విసుగు చెందిన ప్రజలు మార్పు దిశగా విజయవంతంగా అడుగులు వేసి కొత్త ప్రభుత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషించామని, సామాన్యులను సైతం ఆదుకొని, అన్ని వర్గాల వారికి ఊరట కలిగించే ఆరు గ్యారంటీల అమలుపై ప్రాధాన్యత ఇచ్చి తమ అమూల్యమైన ఓటు పొన్నం ప్రభాకర్‌కే వేసినట్లు హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలు అంటున్నారు. ఆదివారం రోజున జరిగిన ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రకటించిన తొలి రౌండ్ ఫలితాల నుండి 22 రౌండ్ల ఫలితాల వరకు కూడా తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ పొన్నం ప్రభాకర్ విజయాన్ని కైవసం చేసుకున్నాడు. నియోజక వర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో తన మెజారిటీని స్వంతం చేసుకోవడంలో పొన్నం సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. పది సంవత్సరాలుగా ప్రజా సేవకై పరితపిస్తున్న హుస్నాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ రూపంలో ఆవకాశం రావడం పార్టీ శ్రేణుల్లో, పార్టీ అభిమానుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.











వార్త
















# సిరిసిల్లలో కేటిఆర్ ఘన విజయం

**- కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై 29 వేల పైచిలుకు ఓట్లతో గెలుపు**
**- ఎన్నికల్లో ప్రభావం చూపని స్వతంత్ర అభ్యర్థులు**
**- ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కేటిఆర్**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 03, ప్రభాతవార్త:** సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారకరామారావు ఘన విజయం సాదించారు. ఆదివారం తంగళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అసెంబ్లీ ఓట్ల లెక్కింపు చేపట్టారు. సిరిసిల్ల నియోజకవర్గంలో తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై 29,687 ఓట్లతో కేటిఆర్ విజయం సాదించారు. నియోజకవర్గంలో మొత్తం 21 రౌండ్లలో ఓట్లను లెక్కించగా రౌండ్ రౌండ్లో కేటిఆర్ ఆదిక్యం కనబర్చారు. గతంలో 2018లో కెటిఆర్ 89 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందగా ఈ సారి ఎన్నికల్లో సగం కంటే తక్కువగా మెజారిటీ వచ్చింది. ఓటింగ్ సరళిని చూసి ఈ సారి కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య గట్టీ పోటీ ఉంటుందని ప్రచారం జరగడంతో పలితాలపై ఉత్కంఠ నెలకొంది. మొదటి రౌండ్ నుంచి మొదలుకొని చివరి రౌండ్ వరకు మెజారిటీ కనబర్చడంతో కెటిఆర్ 29 వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకుని బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్‌కు 89,244, కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డికి 59,557, బిజెపి అభ్యర్థి రాణి రుద్రమకు 18,328, బిఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్‌కు 7,585 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు ఎలాంటి ప్రబావం చూపించలేకపోయారు. సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ పెద్ద ఎత్తున ఓట్లు చీల్చుకుంటాడని బావించినా ఆయనకు కేవలం 2536 ఓట్లు మాత్రమే వచ్చాయి. మరో స్వతంత్ర అభ్యర్థి పత్తిపాక సురేష్ 1161 ఓట్లు మాత్రమే వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో కెకె మహేందర్ రెడ్డికి అధిక ఓట్లు వచ్చాయి. మహేందర్ రెడ్డికి 641 ఓట్లు, కల్వకుంట్ల తారకరామారావుకు 483, రాణి రుద్రమకు 144, పిట్టల భూమేష్‌కు 62 ఓట్లు వచ్చాయి. ఈ సారి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొంత మంది నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి ఉండడం కూడ కెటిఆర్ మెజారిటీ తగ్గడానికి కారణంగా బావిస్తున్నారు. కెటిఆర్‌పై అభిమానం ఉన్నప్పటికి స్థానిక నేతల తీరుతో పాటు ప్రజలు కలిసే అవకాశం లేకపోవడంతో కెటిఆర్‌కు గణనీయంగా ఓట్లు తగ్గిపోయాయని పలువురు పెర్కోంటున్నారు. కెటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలుపొందగా 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాదించారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014లో, 2018 సంవత్సరంలో విజయం సాదించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుండగా సిరిసిల్లలో మాత్రం బిఆర్ఎస్ గెలవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నిరాశ అలుముకుంది. మహేందర్ రెడ్డి గెలుస్తాడనే నమ్మకంతో పార్టీ శ్రేణులు బావించాయి. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ పోలీసులు, అదికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కాగా సిరిసిల్ల నియోజకవర్గం నుంచి కెటిఆర్ గెలుపొందిన దృవీకరణ పత్రాన్ని బిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, జిందం చక్రపాణిలు అందుకున్నారు.

# నా విజయం ప్రజలకు అంకితం

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:** నా విజయం ప్రజలకు అంకితం అని వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపులో ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అధికారం చేపట్టగానే అమలుచేస్తామని తెలిపారు. 2014 కంటే ముందు తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉండగా, కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అప్పుల రాష్ట్రంగా మారిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలన్నింటిని నెరవేర్చేందుకు తమవంతు కృషి చేస్తానని అన్నారు. వేములవాడ అభివృద్ధి చేసే బాధ్యత ఇచ్చిన నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలను తీర్చేందుకు ముందుంటానని మాట్లాడారు. తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల వెన్నంటి ఉండి కష్ట సుఖాలను పాల్పంచుకొని నియోజక వర్గం అభివృద్ధి చేసేందుకు కంకణబద్ధుడిగా ఉంటానని తెలిపారు. ఈ విజయం ప్రజా విజయమని, అది ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు.



# వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం

**- బిఆర్ఎస్ అభ్యర్థిపై 14,581 ఓట్ల మెజారిటీతో గెలుపు**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపొందారు. నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నిలకు ఆదివారం లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. తన సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావుపై 14,581 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మధ్యాహ్నాం రెండు గంటల వరకు కొనసాగింది. మొత్తం 19 రౌండ్లు ఉండగా, పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన మొదటి రౌండ్ నుంచి రెండు, మూడు రౌండ్లలో తప్ప అన్ని రౌండ్లలో ఆధిక్యంలో ఉన్నారు. 2009 సంవత్సరంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన టిఆర్ఎస్ అభ్యర్థి చెన్నమనేని రమేష్‌పై ఓటమి చెందగా, మళ్లీ ఉప ఎన్నికల్లో అదే రమేష్‌బాబుపై ఓటమి చెందారు. 2014, 2019 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. వరుసగా నాలుగు సార్లు ఓటమిపాలైన ఆది శ్రీనివాస్ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థిపై 14వేల ఓట్ల పైచిలుకుతో గెలిచారు. నాలుగు సార్లు ఓడిపోవడంతో ఐదోవసారి సెంటిమెంట్ బాగా కలిసి వచ్చిన ఆయనకు నియోజక వర్గంలో ఏ మండలానికి, గ్రామానికి వెళ్లిన జనం నీరాజనం పలికారు. అదే ఉత్సాహంతో ప్రజలతో మమేకమై ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదే గెలుపుతో వేములవాడ నియోజక వర్గంలో సంబురాలు అంబరాన్ని అంటాయి. వేములవాడ బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు ర్యాలీగా వెళ్లిన ఆయనకు అడుగడుగునా ప్రజలు ఆయనకు జేజేలు పలికారు. నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.

**దొరల కంచుకోటను బద్దలు కొట్టిన బిసి బిడ్డ ఆది..** సిరిసిల్ల నియోజక వర్గం మొదలుకొని వేములవాడ నియోజక వర్గంగా ఏర్పాటు అయ్యే వరకు గత కొద్ది సంవత్సరాలుగా వెలమలే నియోజక వర్గంలో గెలుపొందుతూ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిసి నాయకునిగా ఆది శ్రీనివాస్ వరుసగా నాలుగు సార్లు ఓటమి పాలైనా పట్టు విడవకుండా అగ్ర కుల నాయకులతో రాజకీయంగా పోటీ పడుతూ వచ్చారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 14వేల ఓట్లతో బిఆర్ఎస్ అభ్యర్థిపై గెలుపొందారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ ప్రతి రౌండ్లో ఆధిక్యం కొనసాగిస్తూ విజేతగా నిలిచారు. ఆది గెలుపు పట్ల నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంబురాలు జరుపుకున్నారు.

# కారు మాయం... కాంగ్రెస్ హయాం

**- పెద్దపల్లి జిల్లాలో హస్తందే హవా - మూడు నియోజక వర్గాలను చేజిక్కించుకున్న కాంగ్రెస్**







**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో భాగంగా ఆదివారం వెల్లడయిన ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ఉన్న మొత్తం మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో హస్తందే హవా కొనసాగింది. ఇప్పటి వరకు రెండు నియోజక వర్గాలు పెద్దపల్లి, రామగుండంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండగా, ఒక నియోజక వర్గం మంథనిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో పూర్తిగా కారు మాయం అయి... కాంగ్రెస్ హయాం వచ్చింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని మూడు నియోజక వర్గాలను ఈసారి కాంగ్రెస్ చేజిక్కించుకోవడం విశేషం. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు, రామగుండంలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మంథనిలో మరోసారి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈసారి ఘన విజయం సాధించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు 1,18,888 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిపై 55,108 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అదేవిధంగా రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ 92,227 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌పై 56,794 ఓట్ల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకున్నారు. మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 1,03,822 ఓట్లు సాధించి, తన ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌పై 31,380 ఓట్ల ఆధిక్యంతో విజయం పొందారు. అయితే రాష్ట్రంలోనే అత్యధిక ఆధిక్యాన్ని సాధించిన అభ్యర్థులు కూడా పెద్దపల్లి జిల్లాకు చెందిన రెండు స్థానాల నుంచే ఉండటం విశేషం. రామగుండం, పెద్దపల్లిలో అత్యధికంగా 50వేల ఓట్ల ఆధిక్యాన్ని కాంగ్రెస్ అభ్యర్థులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, చింతకుంట విజయ రమణా రావు సాధించారు. అంతేగాకుండా ఈ మూడు నియోజక వర్గాలో పెద్దపల్లిలో 21, రామగుండంలో 19, మంథనిలో



21 రౌండ్లలో జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో కనీసం ఒక్కటంటే ఒక్క రౌండ్‌లో కూడా ప్రత్యర్థులు అయిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఆధిక్యం సాధించలేకపోవడం మరో విశేషం. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం పెరిగింది. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల సంబురాలతో పెద్దపలి జిల్లా మొత్తం మారుమ్రోగింది. బాణ సంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ, భారీ ఊరేగింపుతో గెలిచిన అభ్యర్థులు ఆయా నియోజక వర్గాల్లోని పట్టణాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభివాదాలు చేస్తూ సంబురాలను కొనసాగించారు.

**నోటాకు త్రిబుల్, ఫోర్ డిజిట్లలో ఓట్లు...** ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో మూడో నియోజక వర్గాల్లో మరో విశేషం కనిపించింది. ఈసారి నోటాకు త్రిబుల్, ఫోర్ డిజిట్లలో ఓట్లు పోలయ్యాయి. రామగుండంలో ప్రధాన రాజకీయ పార్టీలు, ఒక స్వతంత్ర అభ్యర్థి మినహా మిగత రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థుల కంటే అధికంగా ఏకంగా 1572 ఓట్లు నోటాకు పోలయ్యాయి. అంతేగాకుండా పెద్దపల్లిలో 865, మంథనిలో 776 ఓట్లు నోటాకు పోలవడం కనిపిచింది.

# విజయకేతనం చూపుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**ఈటల కోటలో.. కౌశిక్‌రెడ్డి పాగ.. చిరకాల కోరిక నెరవేరిన వేళ**
**బిజెపి అభ్యర్థి ఈటలపై కౌశిక్‌రెడ్డి 17,488 ఓట్ల మెజార్టీతో గెలుపు.. సర్వత్ర సంబరాలు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఉద్యమాల పురటిగడ్డగా పేరుగాంచిన హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాజీ శాసనసభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై ఆదివారం లెక్కించిన ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీనితో 20సంవత్సరాల ఈటల కోటలో.. పాడి కౌశిక్‌రెడ్డి పాగ వేసారు. 15సంవత్సరాలుగా శాసనసభ్యునిగా ఒక్కసారి గెలువాలన్న పాడి కౌశిక్‌రెడ్డి చిరకాల కోరిక ఆదివారం నెరవేరింది. 2018లో పాడి కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరాజయం పొందారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివరి 22వరకు కౌశిక్‌రెడ్డి అంచలంచెలుగా లెక్కింపులో స్వల్ప అధిక్యత చాటుతూ వచ్చాడు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నాలుగు రౌండ్లలో స్వల్ప మెజార్టీ లెక్కింపులో కనిపించినప్పటికి వెనుకబడిపోయాడు. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ ఒడితల ప్రణవ్‌బాబు మూడోవస్థానం నుండి రెండోవ స్థానంకు చేరుకున్నాడు. కౌశిక్‌రెడ్డి ఓట్ల లెక్కింపు వద్ద తన అనుమాయులతో ఉదయం 7గంటల నుండి కరీంనగర్‌లోనే ఉండిపోయాడు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా విజయం సాధిస్తాడని, బిజెపి పార్టీ వర్గాలతో పాటు పలు సర్వే సంస్థలు హుజురాబాద్ స్థానం బిజెపి గెలుచుకుంటుందని, గంటపదంగా చెప్పారు. ఈ విషయాన్ని కౌశిక్‌రెడ్డి గురువారం నుండి ఆదివారం ఉదయం వరకు ఎట్టి పరిస్థితులలో బిజెపి వచ్చే పరిస్థితిలేదని, ఈసారి ఒక్కసారి ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారని, 15వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందుతానని చెబుతూ వచ్చారు. 5మండలాల పరిధిలోని 109 గ్రామాలలో పోలింగ్ అయిన ఓట్ల సరళిని స్వయంగా లెక్కలేసుకున్నాడు. మొత ంగా దళితబంధు లబ్ధిదారులు, ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న వారు కారు గుర్తుకే ఓటు వేస్తారన్న విషయం కౌశిక్‌రెడ్డిని కడదాక తీసుకువచ్చింది. 22రౌండ్లలలో ఓట్ల లెక్కింపు బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఎప్పుడు మొదటి స్థానంలో స్వల్ప మెజార్టీతో కొనసాగుతూ వచ్చింది. రెండోవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు కొనసాగుతూ రాగ, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పలు రౌండ్లు ముగిసేప్పటికి మూడోస్థానంలో ఉండిపోయారు. ఇల్ల oదకుంట, కమలాపూర్ మండలాల లెక్కింపు సమయంలో మూడోస్థానంలో ఉన్న ఈటల రెండోవ స్థానంలోకి వచ్చాడు. అయినప్పటికి బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తును దాటి ఈటల ఇక ఆధిక్యత సంపాదించలేకపోయారు. 22వ రౌండ్ ముగిసిన సమయంలో ఈటల రెండోవ స్థానంలో ఉండిపోయారు. మూడోవస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు ఉండిపోయారు. మొత్తం ఓట్లలో బిఆర్ఎస్ అభ్యర్థికి కౌశిక్‌రెడ్డికి 80వేల 3 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 330వచ్చాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మొత్తం ఓట్లు 62వేల 845 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 615 వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబుకు మొత్తం ఓట్లు 52వేల 461 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 703 వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల మెజార్టీతో గెలిపొందినట్లు ఎన్నికల అధికారులు ఫలితాలు ప్రకటించి, అనంతరం గెలుపొందిన దృవీకరణ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్



రాజు కౌశిక్‌రెడ్డికి అందజేసారు. నియోజకవర్గంలో సంబరాలు.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కారు గుర్తుపై 17,488 ఓట్లతో విజయం సాదించారన్న వార్తలు మీడియాలలో వెలువడడంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి మిఠాయి తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

# ఎన్నికల ఫలితాలు విడుదల....
# బిఆర్ఎస్‌ను వరించిన విజయం

**- 10305 ఓట్ల మెజార్టీతో గెలిచిన డా.కల్వకుంట్ల సంజయ్**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికలు గత నెల 30న జరగగా ఎన్నికల ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఎంతో ఉత్కంఠ రేపిన ఎన్నికలు ఫలితాల్లో కోరుట్ల నియోజకవర్గంలో విజయం మళ్ళీ బిఆర్ఎస్‌ను వరించింది. కోరుట్ల నియోజకవర్గంలో పోటీ ప్రధానంగా మూడు పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగింది. కాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్‌లు ఎన్నికల పోటీలో నిలవగా 10,305 ఓట్ల భారీ మెజార్టీతో కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. డా.కల్వకుంట్ల సంజయ్ తన సమీప బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌పై 10,305ఓట్ల మెజార్టీతో గెలిచాడు. పోలైన ఓట్ల వివరాల్లోకి వెళితే బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు 72,115 ఓట్లు పోలవ్వగా, బిజెపి అభ్యర్థి అర్వింద్‌కు 61,810 ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు 39,647 ఓట్లు పోలయ్యాయి.

# కవ్వంపల్లి గెలుపుతో సంబరాలు

**తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:** మానకొండూర్ ఎమ్మెల్యేగా తన తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ పై 32,365 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణా సంచా కాల్చి ,స్వీట్లు పంచి ,బ్యాండ్ చప్పుల్లతో నృత్యాలు చేస్తు సంబరాలు చేసుకున్నారు.మొగిలిపాలెంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో సంబరాలు బారీగా జరిగాయి, తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు రమేష్‌ఆద్వర్యంలో, అలుగూనూర్‌లో కాల్వ మల్లేశం, రామకృష్ణ కాలనీలో పోలు మల్లేశ్,మాచర్ల అంజయ్య ఆధ్వర్యంలో జరిపారు.

# ఆరు హామీల కాంగ్రెస్‌కే పట్టం కట్టిన నియోజకవర్గ ప్రజలు

**- 19344 ఓట్ల మెజారిటీతో ఒడితెలపై పొన్నం ప్రభాకర్ విజయం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఆదివారం ప్రకటించిన హుస్నాబాద్ నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్‌పై 19,344 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఓటర్లు తమ అభిమానాన్ని చూపించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విసుగు చెందిన ప్రజలు మార్పు దిశగా విజయవంతంగా అడుగులు వేసి కొత్త ప్రభుత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషించామని, సామాన్యులను సైతం ఆదుకొని, అన్ని వర్గాల వారికి ఊరట కలిగించే ఆరు గ్యారంటీల అమలుపై ప్రాధాన్యత ఇచ్చి తమ అమూల్యమై ఓటు పొన్నం ప్రభాకర్‌కే వేసినట్లు హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలు అంటున్నారు. ఆదివారం రోజున జరిగిన ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రకటించిన తొలి రౌండ్ ఫలితాల నుండి 22 రౌండ్ల ఫలితాల వరకు కూడా తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ పొన్నం ప్రభాకర్ విజయాన్ని కైవసం చేసుకున్నాడు. నియోజక వర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో తన మెజారిటీని స్వంతం చేసుకోవడంలో పొన్నం సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. పది సంవత్సరాలుగా ప్రజా సేవకై పరితపిస్తున్న హుస్నాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ రూపంలో అవకాశం రావడం పార్టీ శ్రేణుల్లో, పార్టీ అభిమానుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.











# టిఆర్ఎస్‌తో గద్దెనెక్కి.. బిజెపితో గద్దె దిగే..

**- 20ఏళ్లు పాలించి.. ఇంటి మొఖం పట్టే.. స్వయంకృత అపరాధం కాదా...?**

**- 10రోజుల క్రితమే.. వార్త దినపత్రిక చెప్పిన జోస్యం నిజమైంది..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




మహాభారత యుద్ధంలో ఆనాడు కర్ణుడు చావుకు సవలక్ష కారణాలు ఉన్నాయంటారు పెద్దలు.. ఇక్కడ కలియుగంలో ప్రజాస్వామ్యం ఉండడంతో ఓటు అనే ఆయుధంతో ప్రజలు నేతల తలరాతలు లిఖిస్తారు. ఆనాడు రాజకీయాలలో కరుడుగట్టిన ముద్దసాని దామోదర్‌రెడ్డిపై తెలంగాణ ఉద్యమం నడస్తున్న తరుణంలో టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ పేరుతో 2004లో కమలాపూర్ శాసనసభ్యునిగా ముద్దసానిపై పోటిచేసి కారు గుర్తుతో గద్దెనెక్కిన ఈటల రాజేందర్.. తన స్వయంకృత అపరాధంతో.. అందలాలు ఎక్కాలన్న అత్యాశతో గాలిలో తేలుతూ.. గాలి మేడలు కట్టి గాలిలోనే గల్లాంతై.. 20ఏళ్ల తర్వాత బిజెపి పార్టీ తరుపున పోటి చేసి ఎమ్మెల్యేగిరిని వదిలి ఇంటిమొఖం పట్టిన సంఘటన ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. గత 10రోజుల క్రితమే వార్త దినపత్రిక " ఉద్యమాల పురటిగడ్డపై.. చేజేతులారా.. చేజారిపోతున్న కమలం.. " అనే శీర్షికన ప్రచురింతమైది. అయిన వార్తను తప్పుపట్టాడు.. కానీ, ఆయన మార్పు రాలేదు.. రాజకీయ భిక్ష పెట్టిన నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ ప్రాంతంలో ఈటల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో ఓటమి పాలు కావడంతో చర్చోపర్చలు జరుగుతున్నాయి. భారతీయ జనతా పార్టీ తరుపున రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటయితే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తానన్న బిజెపి అధిష్టాన నిర్ణయం చాలా గొప్పది. అయినప్పటికి ఇక్కడ ఇంట్లో ఈగల మోత ఉండగా, బయట తానేదో.. తన రాజకీయ గురువైన కేసిఆర్‌పై పోటిచేసి ఆయనను ఓడిస్తానని, కాలికి కత్తి కట్టుకుని గజ్వేల్‌లో పోటి చేయడాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతమాత్రం సహించలేదు. కూటిలోని రాయి తీయలేనోడు.. ఏటిలోని రాయికోసం ప్రయత్నాలు చేయడం హుజురాబాద్ ప్రజలు తప్పుపట్టారు. ఈటల రాజేందర్ ఈ ప్రాంత ప్రజలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాక 2014వరకు నియోజకవర్గ ప్రజలను ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి, ప్రజలను కన్నబిడ్డల్లాగే చూసుకున్నాడు. 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత ఈటల రాజేందర్ తనకు లభించిన స్థాయిని బంగారంలో పొదిగి ఉన్న రౌతులాగా, పొదిగి ఉండక, మంత్రి పదవులు రావడంలో రాష్ట్ర వ్యాప్తంగా సంపన్న కుటుంబాలు దగ్గర కావడంతో నియోజకవర్గ ప్రజలకు ఆయన క్రమంగా దూరమవుతూ వచ్చిన విషయం ఏనాడు వెనుతిరిగి చూసుకోలేదు. ఆయన దగ్గరకు నియోజకవర్గ ప్రజలు కరీంనగర్ వెళ్లిన, హైద్రాబాద్ ఇంటికి వెళ్లిన, సెక్రటరియేట్ వెళ్లిన ఆయన దగ్గర ఉన్న వందల మందిలో



ఆయనకు ఓట్లు వేసే వారు 10మంది మాత్రమే ఉంటారు. మిగతా వారంత దేనికి అక్కరకు వచ్చే వారో.. ఏనాడు కూడా నియోజకవర్గ ప్రజల కోసం ఆలోచన చేయలే.. ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లాలంటే అనాటి నుండి ఇనాటి వరకు బస్సులు ఉండవు.. రైళ్లు ఉండవు.. 5000 రూపాయలు ఖర్చు బరించి కారులోనే వెళ్లాలి. ఆయన కలుస్తాడో.. లేదో.. కన్నెత్తైన చూస్తాడో.. లేడో.. సానుభూతి పలుకులు పలికి.. " మంచిదే.. చేస్తానే.. చూస్తానే.." అంటూ సానుభూతి పలుకులు పలికి నియోజకవర్గం నుండి వెళ్లిన ఓటర్లు నారాజు చేసిన సంఘటనలు 20ఏళ్ల కాలంలో ఎన్నో ఎన్నెన్నో.. ఎప్పుడు నియోజకవర్గం నుండి సాధారణ, ద్వితీయ శ్రేణి ప్రజలు ఆయన వద్దకు వెళితే చిన్నచూపే.. ఆయనకు హైఫై క్యాడర్ ఉన్న వాళ్లతోనే మాట్లాడుతారు.. ఇలాంటి చేష్టల వల్ల అక్కడ కళ్లారా చూసిన నియోజకవర్గ ప్రజలు రోజు రోజుకు దూరం అవుతూ వచ్చారు. 2021లో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం, ఆరు మాసాల పాటు నియోజకవర్గంలో తిష్టవేసి ఎన్ని గ్యారడీ విద్యలు చేసిన ఈటల రాజేందర్ సిఎం కేసిఆర్ తనను భాదపెట్టిన తీరు మెడలు పట్టి గెంటివేసిన సంఘటనలను ప్రజల ముందు(భర్త చనిపోయిన స్త్రీ ఎంతో రోదిస్తుందో.. ఆ తీరులో ప్రజల ముందు) ఈటల రాజేందర్ రోదించడంతో ఆయనపై నియోజకవర్గ ప్రజలు ఎంతగానో సానుభూతిని పెంచుకున్నారు. ఆయనకు అండగా నిలిచారు. 1లక్ష 7వేల పై చిలుకు మెజార్టీతో ఈటల రాజేందర్‌ను బిజెపి ఎమ్మెల్యేగా గెలిపించి, హుజురాబాద్ గడ్డ నీతికి, నిజాయితికి మానవత్వానికి వెన్నంటి ఉండే ప్రాంతమని, దేశానికే చాటిచెప్పింది. ఆనాడు గెలిచి వెళ్లిన ఈటల రాజేందర్, రెండున్నర సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాలను పట్టించుకుంటే ఒట్టు... ఆయన వద్దకు వెళ్లాలంటే 5-10వేలు ఖర్చు బరించాల్సిందే.. అప్పటికే ప్రతిపక్ష బిజెపి పార్టీలో ఉన్న ఈటల రాజేందర్‌పై నియోజకవర్గంలో ప్రజలు సానుభూతి సన్నగిల్లుతూ వచ్చింది. ఏడుసార్లు గెలిపించి వచ్చాము.. ఇక ఆయన సేవలు చాలు అనుకుంటున్న తరుణంలో ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి తానేనంటూ.. ఇక్కడ హుజురాబాద్‌లో పోటి చేస్తా.. నన్ను మెడలు పట్టి గెంటివేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌పై గజ్వేల్‌లో పోటిచేస్తా... అంటూ కేసిఆర్‌పై ఇక్కడ.. అక్కడ రెండు చోట్ల పోటిచేయడాన్ని హుజురాబాద్ ప్రాంత ప్రజలు జీరించుకోలేకపోయారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 45రోజుల ఎన్నికల క్యాంపెయిన్‌లో 3-4 సార్లు ఇలా గాలిలో వచ్చి.. అలా గాలిలో వెళ్లిపోయారు. మొత్తం ప్రచార భారం ఆయన సతీమణి ఈటల జమున రెడ్డి భుజస్కందాలపై వేసుకుని, విరోచిత పోరాటం చేసింది. ఆయన అందరికి చెప్పే మాటలు వేరు.. పాటించడంలో (కూరలో ఉల్లిగడ్డలు కోయ్యరాదు..) అన్న బ్రాహ్మణుని సామెతలాగా, డబ్బును, మద్యాన్నే నమ్ముకున్నాడు. ఈ సారి గతంలో కంటే అనేక వర్గాలను గుర్తించి, మచ్చిక చేసుకోవడంలో ఈటల మొదటి వరుసలో ఉన్న మనకు అందుబాటులో ఉంటలేడు.. బిజెపి అధికారంలోకి వస్తదో.. రాదో.. ఈయన సిఎం అయ్యేది దేవుడేరుగు.. అంటూ ప్రజలు నెలరోజుల పాటు చర్చోపర్చలు జరిపారు. అయిన రెండు చోట్ల (హుజురాబాద్, గజ్వేల్) గెలుస్తున్నానని, ఎక్కడ రాజీనామా చేయాలో.. తదుపరి ప్రకటిస్తానంటూ సుడిగాలిలా ఇళ్లు విడిచి, బయట తిరిగాడు. హుజురాబాద్ నియోజకవర్గంలో 2004 ముందు 20 సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముద్దసాని దామోదర్‌రెడ్డి మంత్రిగా, ఎమ్మెల్యేగా అధికారంలో ఉండగా, 2004 నుండి 2023 డిసెంబర్ 3వ తేది వరకు 20 సంవత్సరాల పాటు ఈటల రాజేందర్ మంత్రిగా, శాసనసభ్యునిగా పాలన సాగించాడు. ఈ ప్రాంత ప్రజలు రాజకీయంగా బాగా చైతన్యవంతమైన ప్రజలు ఒక్కసారి స్నేహానికి ప్రాణమిస్తే కడదాక చేయుతనిస్తారు.. అలాంటి హుజురాబాద్ ప్రజలను కాదని, ఈటల రాజేందర్ గజ్వేల్‌కు వలసవెళ్లడంతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆయన చేయిని వదిలిపెట్టి, మీ వాకిట్లో మీ బిడ్డగా ఉంటాను.. నన్ను సాదుకుంటారో.. సంపుకుంటారో.. నన్ను గెలిపిస్తే.. 4న విజయయాత్రకు వస్తా.. లేకపోతే నా కుటుంబ శవయాత్రకు మీరంత రావాలంటూ ప్రచారంలో కౌశిక్‌రెడ్డి చేసిన మాటలు ఈటల రాజేందర్‌ను మించిన సానుభూతి ఒక్కసారిగా ఎవరెస్టు శిఖరం అంత పెరగడంతో హెలికాప్టర్‌లో నెలరోజుల పాటు గాలిలో తిరిగిన ఈటల రాజేందర్‌ను గాలిలోనే ఇంటికి పంపించి, కౌశిక్‌రెడ్డిని కన్నబిడ్డలా హుజురాబాద్ నియోజకవర్గ ఓటర్లు కౌగిలించుకోవడంతో ఆదివారం 17వేల 488 ఓట్ల మెజార్టీతో కౌశిక్‌రెడ్డి విజయకేతనం ఎగురవేసాడు.

# హుజూరాబాద్ వార్త



## కాంగ్రెస్ నాయకులు సంబరాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెగడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టపాకాయాలు పేల్చి నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, కుంచె రాజేంధర్, చాట్ల ప్రశాంత్, కొండ రామగౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా.కల్వకుంట్ల సంజయ్‌కు ధృవీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



విడుదలైన ఎన్నికల ఫలితాల్లో కోరుట్ల నియోజకవర్గంలో గెలుపొందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ గెలవగా ఆయనకు ఎన్నికల ఆధికారులు ధృవీకరణ పత్రమును ఆదివారం అందజేశారు. ఈ మేరకు డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు బిఆర్ఎస్‌ను మళ్ళీ ఆదరించడం పట్ల తాను సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకంతో కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే బిఆర్ఎస్‌కు భారీ మెజార్టీ అందజేసి తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా డివిజన్‌లో బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు...

మెట్‌పల్లి / ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :

విడుదలైన శాసన సభ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ప్రత్యర్థులపై భారీ మెజార్టీ 10,305 ఓట్లతో గెలవడంపై బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ విడుదలైన ఫలితాలు బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ గెలవడం హర్షణీయమని తెలిపారు. ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధిని ప్రజలు, యువత గుర్తించి బిఆర్ఎస్‌కే పట్టం కట్టారాని అనందం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# రామగుండం కింగ్ మక్కాన్‌సింగ్

- సుదీర్ఘకాలం తరువాత ఎగిరిన కాంగ్రెస్ జెండా
- మొత్తం 2,21,232 ఓట్లు, ఇందులో పోలైనవి 1,52,988 ఓట్లు
- కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు 92,227 ఓట్లు
- బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 35,433 ఓట్లు
- బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12966 ఓట్లు
- స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణకు 4048 ఓట్లు
- కాంగ్రెస్‌కు మెజారిటీ 56,794 ఓట్లు
- మూడంకెల సంఖ్యను దాటని 19 మంది అభ్యర్థులు
- నోటాకు నాలుగు డిజిట్లు
- అమితానందంలో కాంగ్రెస్ శ్రేణులు
- ప్రజలకు అభివాదం తెలిపిన రామగుండం నూతన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కరీంనగర్ ఉమ్మడి జిల్లా రామగుండం నియోజక వర్గంలో సుదీర్ఘ కాలం దాదాపు మూడున్నర దశబ్దాల అనంతరం రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించి పతాకాన్ని ఎగురవేసింది. ఈ ఎన్నికల్లో ఊహించిన విధంగానే కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అయితే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఊహకు అందని విధంగా 35433 ఓట్లకే పరిమితం కావడం ఆశ్చర్యానికి గురి చేసింది. కాగా రామగుండం-మేడారం నియోజక వర్గం చరిత్రలో తొలిసారి రికార్డు స్థాయిలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ 56,794 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6084 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1513 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 392 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 151 ఓట్లు, రెండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5591 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1763 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 749 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 167 ఓట్లు, మూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అబ్యర్థికి 5772 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1430 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 954 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 138 ఓట్లు, నాల్గవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5004 ఓట్లు, బిఆర్ఎస అభ్యర్థికి 1830 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 1320 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 187 ఓట్లు, ఐదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4667 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2127 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 868 ఓట్లు, స్వతంత్ర అబ్యర్థికి 279 ఓట్లు ఆరవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 3960 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1277 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 405 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 131 ఓట్లు, ఏడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5556 ఓట్లు, బిఆర్ఎస్ అబ్యర్థికి 2318 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 392 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 151 ఓట్లు ఎనిమిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4916 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2342 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 753 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 278 ఓట్లు, తొమ్మిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4674 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1983 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 820 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 290 ఓట్లు, పదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 494 ఓట్లు, బిఆర్ఎస అభ్యర్థికి 2004 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 582 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 222 ఓట్లు, పదకొండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4733 ఓట్లు, బిఆర్ఎస్ అబ్యర్థికి 2053 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 579 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 254 ఓట్లు, పన్నెండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4901 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2258 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 402 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 165 ఓట్లు, పదమూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4640 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 2212 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 571 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 150 ఓట్లు, పదునాల్గవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4091 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1983 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 380 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 141 ఓట్లు, పదిహేనవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4262 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1586 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 520 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 101 ఓట్లు, పదహారవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 3328 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1478 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 608 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 230 ఓట్లు, పదిహేడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5377 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1701 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 539 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 412 ఓట్లు, పదునెనిమిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5488 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 1993 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 1005 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 230 ఓట్లు,పంతొమ్మిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 2818 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి 950 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 547 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 159 ఓట్లు వచ్చాయి. అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధిక్యత ప్రదర్శించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా మాతంగి నర్సయ్య విజయం సాధించారు. ఆ తరువాత ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలవుతూనేఉంది. 34 సంవత్సరాల కాలంలో 7 పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవుతుంది. అయితే ఈ సారి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కృషి వల్ల రాష్ట్రంలో ప్రభుత్వంపై వచ్చిన ప్రజా వ్యతిరేక పవనాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సొమ్ము చేసుకున్నారు. రామగుండంలో సాధించిన ఈ విజయం రాష్ట్ర స్థాయిలో కూడా అత్యధిక మెజారిటీగా కావడం విశేషం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉద్దండులైన కోమట్‌రెడ్డి వెంకట్ రెడ్డి 54వేలకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 52వేల మెజారిటీలు సాధించగా, రామగుండం నుంచి రాజ్‌ఠాకూర్ 56,794 ఓట్ల ఆధిక్యంతో ఈ సారి జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఈ విజయం అమితానందంతో వెల్లివిరుస్తున్నారు. పట్టణమంతా కాంగ్రెస్ వాదులు కందువాలు, జెండాలతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీలు, గుంపులు గుంపులుగా తిరుగుతూ కాంగ్రెస్ జిందాబాద్, జై కాంగ్రెస్ నినాదాలతో ఊరంతా దద్ధరిల్లేలా ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో కాంగ్రెస్ అభిమానులు ఫలితాలు వెలువడుతున్న సమయం నుంచే టపాసులు కాలుస్తూ జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. కాగా రామగిరి మండలంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు అయిన తరువాత స్థానిక కాంగ్రెస్ అభ్యర్థిని కలవడానికి, అభినందనలు తెలపడానికి వేలాది మంది కార్యకర్తలు తరలివెళ్లారు. దాదాపు 18 కిలోమీటర్ల దూరం ఉన్న జెఎన్‌టియు కళాశాల వరకు అభిమానులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఆయనతో ప్రదర్శనగా వస్తూ యైటింక్లయిన్‌కాలనీలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. అందరికీ అభివాదాలు చేస్తూ యైటింక్లయిన్‌కాలనీ నుంచి గోదావరిఖనికి వస్తుండగా, మార్గం మధ్యలో ప్రతి కార్నర్‌లో ఆయనకు స్వాగతం పలుకుతున్నారు. 5వ ఇంక్లయిన్ చౌరస్తా, తిలక్ నగర్, విఠల్‌నగర్‌తోపాటు గోదావరిఖని ప్రధాన చౌరస్తాకు సాయంత్రం 7గంటల వరకు చేరుకున్నారు. ఆయన నివాసానికి పోయే సరికి రాత్రయ్యింది. మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగావచ్చిందనే సంతోషంతోపాటు రామగుండం అభ్యర్థి కూడా అత్యధిక మెజారిటీ సాధించడంతో కాంగ్రెస్ వర్గీయుల్లో మరింత ఆనందం పొంగిపొర్లుతున్నాయి. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, ఫ్లోర్ లీడర్, ఐఎన్‌టియుసి నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు, మహిళ కాంగ్రెస్‌కు సంబంధించిన నాయకులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, సిఐ 2 ప్రసాద్ రావు నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతం వాతావరణంలో జరిగింది.






## నర్సాపూర్ ఉప సర్పంచ్ మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నర్సాపూర్ ఉపసర్పంచి వర్మిని కిష్టయ్య 60 ఆదివారం మృతి చెందాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంపై గ్రామంలో విషాదచాయులు అలుముకున్నాయి. ఉపసర్పంచ్ మృతి పై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి వార్త



## మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఘన స్వాగతం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు యైటింక్లయిన్‌కాలనీలో ఘన స్వాగతం పలికారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీని తీశారు. సెంటినరీకాలనీ నుంచి గోదావరిఖనికి వెళ్తూ కాలనీ, అల్లూరు రోడ్డు నుంచి పోతనకాలనీ చౌరస్తా వరకు ఈ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కార్పొరేటర్ శంకర్ నాయక్, దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, ఊదరి నరేష్, పూజారి రాకేష్, కిషన్ నాయక్, వికాస్ రెడ్డి, వీరారెడ్డి, గడ్డం తిరుపతి, మారం కుమార్, అవినాష్, సారయ్య నాయక్, అనుము రాములు, సరోత్తం రెడ్డి, సంపత్, పూర్ణ చందర్, రమేష్, సురేందర్, వెంకటేష్, సునీత, అనిత ఉన్నారు.

## విజయ రమణా రావు గెలుపుపై కాంగ్రెస్ సంబురాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు 50వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడంతో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, బాణా సంచా పేల్చారు. గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించి, బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తునకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విజయ రమణా రావు, అభిమానులు తదితరులున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పెద్దపల్లి శాసనసభ్యుడిగా చింతకుంట విజయ రమణారావు భారీ మెజారిటీతో గెలవడంపై జూలపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంబరాలు చేసుకొని బాణాసంచా కాల్చి,అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పది సంవత్సరాలుగా విజయరమణారావు గెలుపు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గెలుపుపై ఆనందం వ్యక్తం చేశారు. పోట్టాల శంకర్,లోక జలపతిరెడ్డి,గొట్టేముక్కల రవీందర్‌రెడ్డి, సిరిపురం కొమురయ్య, మానుబండ్ల శ్రీనివాస్,పోరండ్ల స్వామి,కళ్లెం కృష్ణారెడ్డి,ఎండి ఫకీరుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.



# గణపురం గడ్డపై సత్తన్న కాంగ్రెస్ జండా

-గణపురంలో కాంగ్రెస్ పార్టీ జోష్..

-గణపురం, బుద్ధారంలో నాయకుల సంబరాలు

గణపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపొందడంతో మండల మొత్తం సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డిపై గండ్ర సత్యనారాయణ రావు 50వేల మెజార్టీ పైచిలుకుతో గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు మండలమైన గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధ్యాహ్నం ఐదు గంటల నుంచి రాత్రి 12గంటల వరకు ఘనంగా సత్యనారాయణ రావు గెలుపుపై సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు తన జీవిత ఆశయమైనటువంటి గెలుపును సాధించారని, తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆశయాలను సత్యనారాయణ రావు తీర్చాలని తెలిపారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత రెట్టింపు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగపల్లి వేణుగోపాలరావు, కట్కూరి



శ్రీనివాస్, దూడపాక శంకర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మామిళ్ల మల్లికార్జున్, ఆవుల రవి కిరణ్, పింగిలి సాధన్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రెడ్డి, పోశాల మహేష్, జోదు ప్రదీప్, దేను ప్రదీప్, గొర్రె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూర్ కూడలిలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు దెంచనాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అనుపెద్ది రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య హాజరై మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 సంవత్సరంలో డిల్లీలో ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత చారి తొలి అమరుడుని, రాష్ట్ర సాధనలో నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు నేనున్నాను అని ముందుకొచ్చి ప్రజల ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్రం గురించి తెలంగాణ రాష్ట్రం కావాలని రాష్ట్ర ప్రజలు, విద్యార్థులకు ఉద్యోగాలు రాక చాలా ఇబ్బంది పడ్డారు. కానీ ఎందరో మేధావులు అగ్ర నాయకుల వెనుకడుగు వేసిన తరుణంలో నేనున్నాను అని ముందుకు వచ్చి మన రాష్ట్రం గురించి తెలంగాణ సాధనలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత చారి ఆశయాలను కొనసాగించాలని, వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు చంద్ర చారి, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాము, మహేష్, రమణ చారి, సమ్మయ్య, మల్లయ్య, బీసీ సంఘం మండల సీనియర్ నాయకులు భద్రపు సమ్మయ్య, రాజమొగిలి, ఎస్సీ ముత్తయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలు భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించడం, కార్యకర్తల్లో జోష్ నింపింది. మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ అధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకోంది, అధికారంలోకి రావడాన్ని హర్షిస్తూ ఆదివారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు చేస్తూ బాణసంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే



అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపుతో సమిష్టి విజయంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీగా ఓట్లు రావడం పార్టీ కార్యకర్తలు స్వీట్లను పంచుకుంటూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, కామిడి రత్నాకర్ రెడ్డి, గుండెకారి శ్రీనివాస్, కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, కాటేపుల సాయిలు, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్, అల్లం రాజు, బొజ్జం వేణు, చిలకల రాయకొమురు, గంగాధర్, రవీందర్, బుర్ర మల్లేష్, చిలుముల రాజమౌళి, క్యాతం రాజు, జంగా శ్రీధర్, మార్కండేయ, శృంగారపు రంగాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఉసిరిక వనంలో ఆధ్యాత్మిక శోభ..

-కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాలు

కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి అటవీలో గల ఉసిరిక వనంలో ఆదివారం కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు కలికోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిరాణ వర్తక సంఘం నాయకులు, సభ్యులు కుటుంబ సమేతంగా చేరుకొని పలు ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఆధ్యాత్మికతతో ఉంటూ స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం ఉసిరిక వనంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, చిట్టూరి శ్రీనివాస్, శనిగరం మల్లారెడ్డి, ఇండ్ల మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కట్ల రాజయ్య, తోడె రాజిరెడ్డి, కిరాణ దుకాణ యాజమానులు పాల్గొన్నారు.



## శ్రీకాంతచారికి ఘన నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ మలి ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్‌చారి గంభీరావుపేట మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కొవ్వత్తులు వెలుగించి నివాళి ఘటించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అమరులైన ఉద్యమకారుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్‌చారిని స్మరించుకుని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్వర్ణకారు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ 14,298 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓటమి చెందినప్పటికీ కుంగకుండా ప్రజా క్షేత్రంలో ఉండి ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడం శుభ పరిణామం అన్నారు. అలాగే ఎంపిటిసి పులి రేణుక సత్యం ఆధ్వర్యంలో కూడా సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గంలో మొట్టమొదటి సారి బిసి నాయకుల్ని ఎమ్మెల్యేగా గెలిపించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ఎండి.సలీం, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా కాంగ్రెస్ జోరు

మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో గల మల్హర్‌రావు మండలంలోని 15గ్రామ పంచాయతీలలో 22పోలింగ్ బూతుల ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో ఈసారి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. మండలంలో 18,431మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్‌కు 9,977ఓట్లు, బిఆర్ఎస్‌కు 6,811ఓట్లు, బిజేపికి 465ఓట్లు, బిఎస్‌పికి 210ఓట్లు పోలయ్యాయి. దీంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 3,166ఓట్ల మెజారిటీ కైవసం చేసుకుంది. ఎప్పుడూ కూడా బిఆర్ఎస్‌కు లీడ్ ఇచ్చే మండలకేంద్రమైన తాడిచర్ల ఈసారి మాత్రం కాంగ్రెస్‌కు 637ఓట్లు అధికంగా రావడం విశేషం. దీంతో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకుల్లో నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలివద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారుమండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, బ్యాంగి శివకుమార్, సుంకరి యాదగిరి, శ్రవణ్‌రెడ్డి, దామెర లూకా, ఎడ్ల నవీన్,రఘువంశీ పాల్గొన్నారు.

# డోర్నకల్ కాంగ్రెస్ కంచుకోట

**మరిపెడ,డిసెంబర్3,ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ కంచుకోట అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్‌లు అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలో స్థానిక శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్‌కు 62169 ఓట్లు రాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్‌కు 114873ఓట్లు రాగ 52704ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్ విజయం సాదించాడు. దీంతో పార్టీశ్రేణులు మున్సిపాలిటి కేద్రంలో బాణా సంచాపేలుస్తూ డప్పుచప్పుళ్ల మద్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిపై



దృష్టిపెట్టకపోవడంతో కాంగ్రెస్‌పార్టీ నాయకుడైన రామచంద్రునాయక్ అభివృద్ధి చేస్తాడనే నమ్మకంతో అధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబరీష, కాలం రవీందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, ఉప్పలయ్య, అజీజ్, ఎల్లయ్య, శన్వాజ్‌పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రాము



**మహబూబాబాద్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువడంతో కాంగ్రెస్‌పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ గత పదేండ్లలో బిఆర్‌ఎస్ చేసిన అవినీతిని ప్రజలు తిప్పికొట్టారన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు చెయ్యని దందాలు అంటూ ఏమి లేవని అనేక అక్రమాలకు పాల్పడ్డారని వాటన్నింటిని గమనించిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజలకు మంచిరోజులు వచ్చాయని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ డబ్బు, మద్యంతో ప్రజలను కోనాలని చూసినా ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటిలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.

# లక్షదీపోత్సవంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మహబూబాబాద్ పట్టణంలో ఆదివారం స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో పారిజాతం రాజేశ్వం రావు సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు, ఎమ్మెల్యే సొదరి లకావత్ పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపుపై కురవిలో సంబరాలు

**కురవి,డిసెంబర్3,ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు సంబరాలు నిర్వహించుకు న్నారు. మండలపార్టీ అధ్యక్షుడు నారాయణ రవీంద్రకుమార్, సిపిఐ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి ఆదేవిధంగా మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గెలుపుకు సహకరించిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాల్లో వీరభద్రం, మోహన్‌రావు, చిన్నం గణేష్, ఆనందం, వీరభద్రం, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరానంటిన కాంగ్రెస్ సంబరాలు

**గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి అనుకున్న విధంగా స్థానాలు గెలుచుకోవడమే కాక ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపొందిన సందర్బంగా మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్వంలో సంబరాలు అంబరాన్నంటాయి. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ, గుండా వెంకటరెడ్డి ఆద్వర్యంలో రంగులు చల్లుకొని, బాణాసంచా కాల్చి, సీట్లుపంచి పాటలతో డాన్సులు చేసి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు నవంబర్30న జరిగిన అసెంబ్లి ఎన్నికలలో రాష్ట్రంలో దొరల, నియంత కుటుంబపాలనకు రాష్ట్రప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కోరంకనకయ్యను అత్యధిక మెజార్టితో గెలిపించారని, కాంగ్రేస్‌పార్టి ప్రకటించిన మెనిపెస్టో గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా ప్రవేశపెట్టి ప్రజలకిచ్చి మాటను నిలుపుకుంటు అభివృద్ది కృషి చేస్తుందన్నారు. ప్రజాపరిపాలన కోసం ప్రజలు సరియైన తీర్పు ఇచ్చారని ఇది రాష్ట్రప్రజల విజయమని కొనియాడారు. పార్టిలో నాయకులు, కార్యకర్తలు సమిష్టగా కష్టపడి విజయానికి కృషి చేశారని, నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ గెలుపుతో సిపిఐ సంబరాలు

**మహబూబాబాద్,డిసెంబర్3,ప్రభాతవార్త**



మహబూబాబాద్ నియోజకవర్గంలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భారీ విజయం సాదించడంతో ఆదివారం సిపిఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుండి నెహ్రూసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అవినీతి పాలనను అంతంమొదించేందుకే కాంగ్రెస్‌తో కలిశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు బిఆర్‌ఎస్ అభ్యర్థులకు గుణపాఠం లాంటిదన్నారు. ప్రజాతీర్పును ఎవరైనా అంగికరించాల్సిందేనని అన్నారు. ఈ సంబరాల్లో సిపిఐ నాయకులు విజయ్‌సారధి, అజయ్‌సారధి, చిందిరాల జ్ఞానేశ్వర్, వెంకన్న, నవీన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురళినాయక్ గెలుపుతో గ్రామాల్లో సంబరాలు

### -ఆనందోత్సవాల్లో గ్రామాలు

**మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో డాక్టర్ మురళినాయక్ సమీప ప్రత్యర్థిపై 50171ఓట్ల మెజార్టీతో గెలువడంతో గ్రామాల్లో ఉన్న యువకులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం విజయోత్సవాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ గెలుపు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఖమ్మంలో కాంగ్రెస్ హవా

### -10కి 9 స్థానాలు కాంగ్రెస్ కైవసం

### -భద్రాచలంలో బీఆర్‌ఎస్ విజయం

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. 10కి 9 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. భద్రాచలం మినహా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56 వేల మెజార్టీ రాగా, ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావుకు 50 వేల ఓట్ల మెజార్టీ సాధించారు. మధిరలో మల్లు భట్టి విక్రమార్కకు 33 వేల మెజార్టీ రాగా, ఇల్లందులో 57 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించారు. అశ్వారావుపేటలో జారె ఆదినారాయణకు 28 వేల ఓట్ల మెజార్టీ రాగా, పినపాకలో పాయం వెంకటేశ్వర్లుకు 34 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ 33 వేల మెజార్టీ రాగా, కొత్తగూడెంలో కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26 వేల మెజార్టీతో గెలుపొందారు.గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కేవలం ఖమ్మం అసెంబ్లీ స్థానంలోనే బీఆర్‌ఎస్ విజయం సాధించగా, ప్రస్తుత ఎన్నికల్లోనూ భద్రాచలం మాత్రమే గెలచి గత ఫలితాలను పునరావృతం చేసుకున్నట్లయింది. కాగా ఉమ్మడి జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్‌కు విజయవకాశాలు ఉంటాయని అందరూ భావించినప్పటికీ సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కేటాయించిన ఫలితంగా ఇంతటి ఘోర పరజయాన్ని మూటగట్టుకుంది. కొత్తగూడెంలో బీఆర్‌ఎస్ భ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మూడవ స్థానానికి పరిమితం కాగా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు సిపిఐ అభ్యర్థి కూనంనేనికి గట్టి పోటీ ఇచ్చారు. ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుల నడుమ పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉంటుందని అందరూ భావించినప్పటికీ ఊహించని విధంగా తుమ్మల 50 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం హస్తం హవాకు అద్దం పడుతుంది.అదలా ఉండగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొంది బీఆర్‌ఎస్‌లో చేరిన రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు,బానోతు హరిప్రియ, కందాళ ఉపేందర్‌రెడ్డిలను ఈ ఎన్నికల్లో ఓటమి చవి చూడటం సర్వత్రా చర్చానీయాంశం అయింది.

# భూపాలపల్లి హస్తగతం



**కాంగ్రెస్ పార్టీకి 52699 మెజార్టీ**

**హస్తం గాలికి కారు బేజారు**

**కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు**

**ఎంఎల్ఏగా గండ్ర సత్యనారాయణరావు ఎన్నిక**

**భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గం హస్తగతం అయింది. బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిపై 50 వేల పై చిలుకు ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందారు. పోలైన ఓట్లు 225784 కాగా అందులో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 122266 ఓట్లు పోలవగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 70176 ఓట్లు పోలయ్యాయి. మూడవ స్థానంలో బీజేపి అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి 14731 ఓట్లు పోలవగా, ఇండిపెండెంట్ ఇతరులు 20 మంది అభ్యర్థులు తమ డిపాజిట్‌లు కోల్పోయారు. బిఆర్ఎస్ అభ్యర్థి కన్నా కాంగ్రెస్ అభ్యర్థికి 52699 ఓట్లు అదిక్యతను చాటారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ, తెలంగాణ జనసమితి, వైఎస్సార్ తెలంగాణ పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదపడింది. రెండు సార్లు అసెంబ్లీకి పోటి చేసి ఓడి పోయిన గండ్ర సత్యనారాయణరావుకు భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు సానుభూతిని వ్యక్తపరుస్తూ మూడవ సారి అసెంబ్లీకి పంపటం కోసం తమ ఓటు వేసి గెలిపించారు. గెలుపొందిన గండ్ర సత్యనారాయణ రావుకు రిటర్నింగ్ అధికారి రమాదేవి గెలుపొందినట్లు పత్రంను అందజేశారు.

**రౌండ్ రౌండ్‌లో పెరిగిన ఆదిక్యత**

భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో శాయంపేట, రేగొండ, గోరికొత్తపల్లి, భూపాలపల్లి, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలో ఎన్నికల అధికారులు 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా గత నెల 30న ఓటింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి చేపట్టగా, తొలుత పోస్టల్ బ్యాలెట్ పత్రాలను కట్టలుగా కట్టిన అనంతరం వీవీ ప్యాట్‌లను ఓపెన్ చేశారు. నియోజక వర్గ పరిధిలో 23 రౌండ్ల లెక్కింపును అధికారులు, సిబ్బంది చేపట్టారు. మొదటి రౌండ్ నుండి 23 రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమీఫ ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కన్నా ఆదిక్యతను చాటారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1215 మంది తమ ఓట్టు హక్కును వినియోగించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 850, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 241, బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డికి 121 ఓట్లు పోలయ్యాయి. కౌంటింగ్ కేంద్రంకు వచ్చిన బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఓటింగ్ తీరునూ చూసి కౌటింగ్ మద్య నుండి వెళ్లిపోవటం జరిగింది.

**హస్తం గాలికి కారు బేజారు**

భూపాలపల్లి నియోజక వర్గంలో హస్తం గాలికి కారు బేజారయింది. 23 రౌండ్ల లెక్కింపు జరుగగా ఆది నుండి కాంగ్రెస్ అభ్యర్థి తన ఆదిక్యతను ప్రదర్శించారు. సీఎం కేసిఆర్ విడుదల చేసిన మానిఫేస్టో తెలంగాణ ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన గ్యారంటీ కార్డుకు పట్టం కట్టారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి, యువ వికాసం, రైతు భరోసా, ఇండిరమ్మ ఇండ్లు, చేయూత పధకంకు నియోజక వర్గ ప్రజలు ఆకర్షితులై తమ ఓటును హస్తం గుర్తుకు ఓసి 10 ఏండ్ల కేసిఆర్ పాలనకు చరమగీతం పాడారు. అంతే కాకుండా రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల కల్పన, అమరుల తల్లిదండ్రులకు రూ. 25 వేల పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 18 ఏళ్లు పైడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగులకు రూ. 4 వేల నిరుద్యోగ బృతి, అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షలు, ఎస్సీ రిజర్వేషన్‌లు 18 శాతంకు పెంపుతో పాటు ఎస్సీ వర్గీకరణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి వంటి పధకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వద్దకు తీసుకుపోవటం వారి గెలుపుకు సహకారం అందించాయి. బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్ల నుండి చేసిన అభివృద్ధి, అధికారంలోకి వస్తే చేసే పధకాలను ప్రజలు తిరస్కరించారు. అదే విధంగా బీజేపి పార్టీ అభ్యర్థి ఎటువంటి పోటీ ఇవ్వలేక పోయారు. ఎన్నికల ప్రక్రియ నాటి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు తమదైన శైలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ రాంనర్సింహరెడ్డి, గాదర్ల అశోక్ తదితరులు, జిల్లా కాంగ్రెస్ నాయకుల సహకారంతో భూపాలపల్లి పట్టణంతో పాటు ఇతర మండలాల్లో మిత్ర పార్టీలతో కలసి ప్రచారం చేయటం జరిగింది. బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించటం కోసం సీఎం కేసిఆర్ సైతం ఎన్నికల ప్రచార సభ నిర్వహించినప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును ఆపలేకపోయారు.

| రౌండ్ | కాంగ్రెస్ అభ్యర్థికి పడిన ఓట్లు | బిఆర్ఎస్ అభ్యర్థికి వచ్చిన ఓట్లు | బీజేపి అభ్యర్థికి పడిన ఓట్లు |
|---|---|---|---|
| 1, | 4985 | 2970 | 423 |
| 2, | 5098 | 2816 | 623 |
| 3, | 4988 | 2774 | 680 |
| 4, | 5932 | 3158 | 527 |
| 5, | 4853 | 3166 | 260 |
| 6, | 6292 | 3598 | 419 |
| 7, | 4575 | 3129 | 491 |
| 8, | 5273 | 2868 | 479 |
| 9, | 5814 | 3560 | 432 |
| 10, | 6443 | 2863 | 403 |
| 11, | 6438 | 3095 | 333 |
| 12, | 5194 | 3516 | 681 |
| 13, | 4974 | 2992 | 891 |
| 14, | 5130 | 3097 | 734 |
| 15, | 5566 | 3476 | 756 |
| 16, | 6399 | 3243 | 886 |
| 17, | 4683 | 3143 | 989 |
| 18, | 5102 | 3599 | 1059 |
| 19, | 5553 | 2891 | 908 |
| 20, | 5183 | 2613 | 536 |
| 21, | 4652 | 2717 | 656 |
| 22, | 5524 | 2921 | 751 |
| 23, | 3615 | 1971 | 688 |
| | 122231 | 70256 | 14731 |

**కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు**

భూపాలపల్లి నియోజక వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంను ఏర్పాటు చేయనుండటంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంతో పాటు ఇతర మండలాలు, భూపాలపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సింగరేణి గనుల వద్ద ఐఎన్‌టియుసి, ఏఐటియుసి ఆద్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. నియోజక వర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తల ఆయా మండల కేంద్రాల్లో సంబరాలను జరుపుకున్నారు.

# గనుల వద్ద నేడు సంబరాలు



**భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అత్యధిక మెజార్టీతో గెలుపొందుటకు సహకరించిన సింగరేణి కార్మికులకు ధన్యవాదములు తెలపటం కోసం ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకోవటం జరుగుతుందని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ప్రకటించారు. గండ్ర సత్యనారాయణరావు అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందిబి మోగించిన క్రమంలో సోమవారం కేటికే 1,5,6,8 గనులతో పాటు ఓసీపీలలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ సంబరాలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శ్రమించిన ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలకు భూపాలపల్లి బ్రాంచీ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన గండ్ర సత్యనారాయణరావుకు బ్రాంచీ కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

## సత్తన్న గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**-బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు...**



**టేకుమట్ల డిసెంబర్ 03, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందడంతో టేకుమట్ల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి, బానసంచ కాల్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల చౌరస్తా నుండి రామకృష్ణాపూర్ (టి) గ్రామం వరకు కా ంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు కేరింతలతో ఆనందోత్సాహాలతో కా ంగ్రెస్ పార్టీ నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనేటి రమేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్, మచ్చ ప్రభాకర్, దాసరి కుమారస్వామి, దాసరి సంపత్, జంగ మధుకర్, కొయ్యల చిరంజీవి, పెరుమాండ్ల క్రాంతి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కోల్గూరి అనిల్, తిప్పనవేని బాలయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సంబురాలు



**చిల్పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లితోపాటు మండలం పరిధి గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకులు ఆదివారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోవేణి నరేష్, మోతె వెంకటేశ్, నీల కరుణాకర్, వెంకటేశ్, గుర్రపు రాజు, మండల బీసీసెల్ అధ్యక్షులు కె.బాలరాజు, నరేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు ఘన విజయం

**- 5వ సారి అక్కున చేర్చుకున్న మంథని ప్రజలు**
**- 30,475 ఓట్ల భారీ విజయం**
**- మంథనిలో మిన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

మంథని – ప్రభాతవార్త:



మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 5వ సారి ఘనవిజయం సాధించారు. ఆదివారం మంథనిన జెఎన్‌టియులో జరిగిన ఓట్ల లెక్కింపులో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుపైన 30,475ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఉదయం 8గంటల నుండి ప్రారంభిమైన ఓట్ల లెక్కింపులో 21 రౌండ్ల లెక్కింపు జరుగగా మొత్తం అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఒక్క రౌండ్‌లో కూడ ఆధిక్యాన్ని సాధించలేకపోయారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌లో 579ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు 267ఓట్లు వచ్చాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ ఆధ్వ ర్యంలో గట్టి పోలీసు బందో బస్తు నడుమ ఎన్ని కల ఓట్ల లెక్కింపు ప్రక్రియను కొనసాగించారు. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఘన విజయం సాధించిన శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యేగా 5వ సారి విజయం సాధించారు. జెఎన్‌టియులో జరిగిన ఓట్ల లెక్కింపులో స్పష్టమైన మెజార్టీ సాధించి విజయం అందుకున్న అనంతరం శ్రీధర్‌బాబు మంథనిలోని తన నివాసం నుండి భారీ ర్యాలీలో బయలు దేరి స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి, మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పి ంచి జెఎన్‌టియు కళాశాలకు చేరుకుని విజయ పత్రం అందుకున్నారు. విజయపత్రం అందుకున్న సందర్భంలో ఆయన వెంట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు .



**మంథనిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు...**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు రౌండ్ రౌండ్‌కు అధిక్యం పెరగటంతో మంథని పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. డిజె సౌండ్లతో ప్రచార రథాల పాటలతో హోరెత్తించారు. శ్రీధర్‌బాబు కాబోయే సిఎం అంటూ నినాదాలు చేస్తూ నృత్యాలు చేశారు. ముందు జాగ్రత్తగా ఎలాంటి సంఘటనలు జరుగకుండా మంథని ఎస్పై కిరణ్, సిఐ సతీష్ గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించిన తెలంగాణ ప్రజలు**
**- మంథనిలో రౌడీ రాజ్యం లేకుండా ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేస్తా**
**- మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం**
**- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని – ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనలో ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడ్డారని మంథనిలో రౌడీరాజ్యం, గుండాయిజం, హత్యారాజకీయాలు జరిగాయని వీటన్నింటికి విరుద్ధంగా మంథని నియోజకవర్గంలో ప్రశాంత వాతావర్ణం ఏర్పాటు చేసేవిధంగా కృషిచేస్తానని ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని జెఎన్‌టియులో జరిగిన అసెంబ్లీ ఓట్ల లెక్కింపులో 30వేల మెజార్టీపైగా ఓట్లు సాధించి ఘనవిజయం అందుకుని రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ చేతుల మీదుగా విజయ పత్రం అందుకున్న అనంతరం మీడియా సెంటర్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా ఆరుగ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా మంథని నియోజకవర్గం హత్యలకు కేంద్రంగా మార్చారని అదేవిదంగా భయభ్రాంతులకు గురిచేసేవిధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించారని ఇలాంటి వాతావర్ణం లేకుండా శాంతియుత వాతావర్ణం ఏర్పాటు అయ్యేవిధంగా చూసా _మన్నారు. మంథనిలో అన్నివర్గాల ప్రజలుకోరుకేని వారికి ఇల్లు కావాలని కూడు, గూడు గుడ్డ కావాలని చూస్తున్నారని వారికి న్యాయం చేస్తామన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ నా య కులు అనేక అరాచకాలు చేశా రని ఆ యన అన్నారు. సంస్కృతి ఇక్క డ లేకుండా చేస్తామన్నారు. అన్ని వ్యవస్థలు వ్యవస్థలుగానే నడిపిస్తామన్నారు. ధరణి, సాగునీటి సమస్య, రోడ్ల వ్యవస్థ యువతకు ఉపాధి కల్పన చేసేవిధంగా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం తాము కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, యువతకు, మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గం ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడు రుణ పడి ఉంటుందన్నారు. ఆయన వెంట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీ సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల చందుర్తి మండలంలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం సంబురాలు జరిపారు. బిసి నాయకుడు ఆది శ్రీనివాస్ విజయం సాధించడంతో కార్యకర్తల ఉత్సాహానికి అంతులేకుండా పోయింది. 10 సంవత్సరాలు అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంతో టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ, నాయకులు మల్లారెడ్డి, లింగంపల్లి బాబు, కటకం రాజేష్, మస్కట్ రాజయ్య, ఎనగంటి శంకర్, నేతికుంట జలపతి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, మ్యాకల గణేష్, శ్రీనివాస్ రెడ్డి, రంజిత్, కనకరాజుతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంథని వార్త

## మంథనిలో ఉప్పొంగిన కాంగ్రెస్ సునామి

**- రౌండ్ రౌండ్‌కు ఆధిక్యంలోకి దూసుకెళ్లిన కాంగ్రెస్**

మంథని – ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం మంథని జెఎన్‌టియులో నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు ఓట్ల వరద సునామిలా మారాయి. పోస్టల్ బ్యాలెట్‌నుండి మొదలకు కొని మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఆధిక్యం పెరుగుతూ పోయింది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు రౌండ్ల వారిగా వచ్చిన ఓట్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

| | కాంగ్రెస్ | బిఆర్ఎస్ |
|---|---|---|
| ఒకటవ రౌండ్ | 3,988 | 3,189 |
| రెండవ రౌండ్ | 4,216 | 2,742 |
| మూడవ రౌండ్ | 4,818 | 3,656 |
| నాల్గవ రౌండ్ | 6,139 | 4,472 |
| ఐదవ రౌండ్ | 5,259 | 3,759 |
| ఆరవ రౌండ్ | 5,853 | 4,361 |
| ఏడవ రౌండ్ | 4,373 | 3,620 |
| ఏనిమిదవ రౌండ్ | 4,925 | 3,247 |
| తొమ్మిదవ రౌండ్ | 4,401 | 4,002 |
| పదవ రౌండ్ | 3,950 | 1,992 |
| పదకొండవ రౌండ్ | 6,682 | 3,106 |
| పన్నెండవ రౌండ్ | 5,350 | 2,885 |
| పదమూడవ రౌండ్ | 4,751 | 3,488 |
| పద్నాలుగవ రౌండ్ | 4,182 | 2,965 |
| పదిహేనవ రౌండ్ | 3,095 | 2,781 |
| పదహారవ రౌండ్ | 4,491 | 4,162 |
| పదిహేడవ రౌండ్ | 4,989 | 3,388 |
| పద్దెనిమిదవ రౌండ్ | 6,373 | 4,420 |
| పదొమ్మిదవ రౌండ్ | 5,057 | 3,175 |
| ఇరువైవ రౌండ్ | 5,679 | 3,841 |
| ఇరువైఒక్కటవ రౌండ్ | 3,202 | 2,039 |

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

చింతకుంట విజయరమణారావు ఎమ్మెల్యేగా గెలవడం పట్ల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య,నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎండి మున్నీర్,జనగామ రవి,నబ్బుని రాజమల్లు,అల్లం దేవేందర్,గోలి సుధాకర్,బంగారు రమేష్,మాదాసు సతీష్,శివరామకృష్ణ, శివరామ కృష్ణ,రామిడి తిరుపతిరెడ్డి,దాసరి స్వామి,పోశాల సదానందం, ఎంపిటిసి రావి సదానందం,సర్పంచ్లు ఆ రెల్లి సుజాత రమేష్,దొంకన విజయ మొగిలి,ఒరుగంటి కొమురయ్య,కొత్తూరి మొండయ్య, కలవేన రమేష్,పనాస మల్లన్న,ఎండి సజ్జు,వెలుతురు రమేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు

మొదటి పేజి తరువాయి..

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సుశీల, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణలు మంత్రి కెహెచ్.మునియప్పకు ఘనంగా స్వాగతం పలికి వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎప్పుడో కాంగ్రెస్ వైపు నిలబడ్డారని, బిఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలు తట్టుకోలేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు అండగా నిలిచారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రజలకు అండగా నిలబడుతుందని, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుందని అన్నారు.



## రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత కేంద్రంలో ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు ర్యాలీగా వచ్చారు. రాజన్న ఆలయానికి చేరుకున్న ఆదికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమాల పురిటి గడ్డపై ప్రజల విలక్షణమైన తీర్పు

- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు






**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారు. జిల్లాలో అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎదురుగాలి వీచింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు పుట్టినిల్లు. ఎంతో మంది రాజకీయ ప్రముఖులను దేశానికి అందించిన నేల. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి పురుడు పోసుకున్న ప్రాంతం, అటువంటి ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర సాధనలో ఒక్కడ నుండి పోటీ చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలంగాణ నినాదాన్ని కరీంనగర్ గడ్డ నుండి ఢిల్లీ వరకు వినిపించింది. అటువంటి ప్రాంతాల్లో మాత్రం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురు గాలి వీచిందనే స్పష్టం అవుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం గతంలో కంటే అత్యధిక స్థానాల్లో సత్తా చాటింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో ఉన్న 13 నియోజకవర్గాల్లో 8 స్థానాల్లో కాంగ్రెస్ మరో 5 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గంగుల కమలాకర్, హుజురాబాద్‌లో పాడి కౌశిక్ రెడ్డి అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థులు మానకొండురులో కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండిలో మేడిపల్లి సత్యంలు విజయం సాధించారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గాలు పెద్దపల్లి, రామగుండం, మంథనిలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల హవా కొనసాగింది. పెద్దపల్లిలో విజయ రమణరావు, రామగుండంలో మక్కన్ సింగ్ రాజ్ టాకుర్, మంథనిలో శ్రీధర్ విజయ కేతనం ఎగురవేశారు. జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలు కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల ఉన్నాయి. అందులో రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు, మరో నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. విజయం సాధించిన వారిలో మాగునురి సంజయ్ కుమార్(జగిత్యాల), కల్వకుంట్ల సంజయ్(కోరుట్ల), అడ్డూరి లక్ష్మణ్‌కుమార్ (ధర్మపురి) ఉన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉండగా అందులో సిరిసిల్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావు, వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ విజయం సాధించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు, మ్యానిఫెస్టో వైపు మొగ్గు చూపారనే స్పష్టం అవుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గెలిచిన అభ్యర్థులకు జిల్లా ఎన్నికల అధికారులు సర్టిఫికెట్స్ అందజేశారు. ఓటర్లు, ప్రజల్లో మాత్రం మార్పు వచ్చిందని ఈ అసెంబ్లీ ఎన్నికల్ల ఫలితాలు చూస్తే మాత్రం అవుతుంది.







## మానకొండూర్ గడ్డపై కవ్వంపల్లి ఘన విజయం

- మూడు పర్యాయాలకు పట్టంకట్టిన ప్రజలు - 32,365వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు
- మానకొండూర్‌లో ఊరూరా కాంగ్రెస్ నేతల సంబరాలు



**మానంకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గడ్డపై డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించారు. ఆదివారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలలో మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు 96773వేల ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు 64408ఓట్లు వచ్చాయి. బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్‌కు 14,879ఓట్లతో మూడోస్థానంలో నిలువగా, బీఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రంకు 3345వేల ఓట్లతో 4వ స్థానంలో నిలిచారు. మిగితా ఎనిమిదిమంది అభ్యర్థులకు వందల సంఖ్యలో ఓట్లు మాత్రమే వచ్చాయి. నోటాకు 1998ఓట్లు పడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపలి సత్యనారాయణ 32,365ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌నుండి చివరి రౌండు వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముందంజలో నిలిచారు. మానకొండూర్ నియోజకవర్గంలో కవ్వంపల్లి సత్యనారాయణ పలుమార్లు ఓటమి చెందిన నిరాశ పడకుండా నియోజకవర్గ ప్రజలకు వైద్యసేవలతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలవడంతో వారి సేవలను ప్రజలు గుర్తించి మూడుపార్యయాలకు మానకొండూర్ గడ్డపై కవ్వంపల్లికి ప్రజలు పట్టంకాట్టారు. మానకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే ఘనవిజయం సాధించడంతో మానకొండూర్, శంకరపట్నం, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం, తిమ్మాపూర్ మండాలాల్లోని గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేపట్టి నృత్యాలు చేస్తూ విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మానకొండూర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలుపొందగా పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీకిరణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి సంపత్‌గౌడ్, గసింటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, చలిగంటి సంపత్, కొండ్ర సురేష్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, వాల అంజిత్‌రావు, ఇర్ఫాన్, బాకారపు శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, శ్యామ్, మాదాసు భాస్కర్, బాబురావు,రవీందర్, గుజ్జ ప్రభాకర్, ముక్కెర సతీష్, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**మానకొండూర్ డాక్టర్ కవ్వంపల్లికి ఘనస్వాగతం...** మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనాయణకు ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఆదివారం సాయంత్రం మానకొండూర్‌కు మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలోని చెరువుకట్టవద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మానకొండూర్ నియోజకవర్గం ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించినందుకు వారికి జీవితకాలం రుణపడి ఉంటూ వారికి సేవలందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు సంబరాలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:** మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా మండలంలోని తాడికల్, కేశవపట్నం, కొత్తగట్టు, గద్దపాకతో పాటు వివిధ గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి ఉప్పుగల్లు మల్లారెడ్డి, మాయి సర్పంచ్ సదానందం, పాపిరెడ్డి, ఉప సర్పంచ్ దుర్గపు కుమార్, వార్డు మెంబర్ కర్నాల రంజీత్, నాయకులు దుర్గపు తిరుపతి, జనగాం మణికంత, జనగాం శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

